STV
SAMAYAM
epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుక.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 357 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 16 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



## వీధి దీపాల నిర్వహణకు టెండర్లు

# పిలవండి

### సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన

ఐఐటీ సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబరు 15:** వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 2 లో

## కళాశాలల యాజమాన్యలతో చర్చలు సఫలం

నేటి నుంచి యధావిధిగా కాలేజీలు

దీపావళిలోగా 1200 కోట్లు విడుదల

4

## కాలేజీల బంద్

ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన

సీఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష

## వాట్సప్ గవర్నెన్సు ద్వారా

# పౌరసేవలు

### సాంకేతికతను ప్రజలకు చేరువచేశాం

ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తేనే ఫలితాలు

సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం

కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి :** వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ ద్వరా ప్రజలకు పౌరసేవలు చేరువ చేశామని అమన్నారు. సోమవారం సచివాలయం లో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. పాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తి అయిపోయాయని చెప్పుకొచ్చారు. ఇంకా బాధ్యతగా పనిచేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయకపోతే ఫలితాలు రావని పేర్కొన్నారు. సాంకేతికత పెరిగిన దృష్ట్యా స్మార్ట్ వర్క్ చేయాల్సిందేనని ఆదేశించారు. ఏఐ, డేటా లేక్ వంటి వాటి ద్వారా సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. పథకాలు, కార్యక్రమాల అమలు కోసం ఆర్టీజీఎస్ సేవలను ఉపయోగించు కోవాలని మార్గనిర్దేశర చేశారు. విజన్ రూపొందించి

మిగతా 5 లో



02

## యూరియా కేటాయించండి

■ కేంద్ర కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాకు తుమ్మల వినతి

## మరికొందరు ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీ

### రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా ధాత్రి రెడ్డి

**అమరావతి :** ఏపీలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా ఏలూరు జేసీ ధాత్రి రెడ్డిని నియమించింది. ఫైబర్‌నెట్ ఎండీగా కృష్ణా జిల్లా జేసీ గీతాంజలి శర్మ, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ఎండీగా పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్‌లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఐపీఎస్ రాహుల్ దేవ్ శర్మకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఎక్సైసజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీఎస్‌బీసీఎల్ ఎండీగా అదనపు బాధ్యతలతో పాటు- డిస్టిలరీస్ అండ్ బ్రేవరీస్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ఎక్సైసజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవో జారీ చేశారు.

## లిక్కర్ కేసులో ఏసీబీ కోర్టులో సిట్ ఛార్జిషీట్

.. వివరాలు 5లో

## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్

- అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం



ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

02

## వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం కీలక ఆదేశాలు

పలు సవరణల్లో ఆంక్షలు విధిస్తూ ఆదేశాలు

చట్టసవరణను నిలిపివేయాలన్న పిటిషన్లపై విచారణ




.. వివరాలు 4లో

## చట్టబద్ధత లోపిస్తే మొత్తం ప్రక్రియను రద్దు చేస్తాం

04

కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం హెచ్చరిక



## పార్టీ మారిన పదిమందిపై

# వేటేయండి

### స్పీకర్‌ను కోరిన బీఆర్ఎస్ పార్టీ

అదనపు కార్యదర్శికి ఆధారాలు సమర్పించిన జగదీశ్ రెడ్డి

## మరో మూడ్రోజులు భారీ వర్షాలు

- వాతావరణశాఖ హెచ్చరిక

02



# వీధి దీపాల నిర్వహణకు టెండర్లు పిలవండి

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి -టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ- వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను



ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



## మరో మూడ్రోజులు భారీ వర్షాలు

### వాతావరణశాఖ హెచ్చరిక

**హైదరాబాద్,సెప్టెంబరు15:** తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం సిద్దిపేట, రంగారావెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట గ్రామంలో 24.5 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది.

## అమీర్‌పేట, టోలీచౌక్ పాస్‌పోర్టు కేంద్రాల మార్పు

### ఎంజీబీఎస్ మెట్రోకు మారిన అమీర్ పేట

### రాయ్‌దుర్గ్‌కు మారిన టోలీచౌక్ కేంద్రం




**హైదరాబాద్,సెప్టెంబరు15:** నగరంలోని రెండు పాస్‌పోర్ట్ కార్యాలయాల అడ్రస్‌లు, వాటి పేర్లుమారాయి. అమీర్‌పేట, టోలీచౌకీ పాస్ పోర్టు కార్యాలయాలను మార్చారు. ఈ రెండు మంగళవారం నుంచి కొత్త కార్యాలయాల్లో పనిచేస్తాయని పాస్‌పోర్ట్ అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని రెండు పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు ప్రస్తుతం ఉన్న చోటి నుంచి వేరే చోట్లకు మార్చబడుతున్నాయి. అమీర్‌పేట్, టోలీచౌకీ ప్రాంతంలోని పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు కొత్త ప్రదేశాలకు మారాయి. సెప్టెంబర్ 16 నుంచి అమీర్ పేట్ ఆదిత్య ట్రేడ్ సెంటర్ లోని పాస్ పోర్ట్ కేంద్రం ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ వద్దకు మార్చబడింది. ఇదే సమయంలో టోలీచౌకీ షేక్ పేట్ నాలా ఆనంద్ సిలికాన్ చిప్ వద్ద ఉన్న పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని రాయదుర్గం ప్రాంతంలోని పాత ముంబై రోడ్ సిరి బిల్డింగ్‌లోకి మార్చబడింది. మంగళవారం నుంచి కొత్తగా మార్చబడిన ప్రాంతాల నుంచి ఇవి సేవలను అందిస్తాయని విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది.

## ఎనిమిదేళ్ల బాలికపై లైంగికదాడి

### దోషికి 21ఏళ్ల జైలు.. 30వేల జరిమానా

**నల్గొండ, సెప్టెంబరు 15:** ఎనిమిదేళ్ల బాలికపై లైంగికదాడి కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. దోషి దోమల రాముకు 21 ఏళ్లు జైలు శిక్ష, రూ.30 వేలు జరిమానా విధించింది. ఈ ఘటనపై 2018 ఫిబ్రవరిలో చిట్యాల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. 2022 నుంచి నల్గొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి సోమవారం తీర్పు వెలువరించారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించారు.

## కొడంగల్‌లో సీఎం నివాసం ముట్టడికి యత్నం

**వికారాబాద్,సెప్టెంబరు 15:** వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన అంగన్వాడీ కార్యకర్తలు యత్నించారు. అయితే పోలీసులు అడ్డుకుని వీరిని అదుపులోకి తీసుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా నలుమూలల నుంచి 300 మంది అంగన్వాడీ కార్యకర్తలు.. సీఎం నివాసం ముట్టడి కోసం కొడంగల్ వచ్చారు. స్థానిక బస్టాండ్‌లో నిరసన తెలిపారు. అనంతరం సుమారు 40 మంది సీఎం ఇంటి ముట్టడికి యత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.



## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

### అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి

### అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం



**హైదరాబాద్,సెప్టెంబరు15 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ???పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం హైపవర్ కమిటీని కూడా పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జిఓ జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీని కూడా పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్ధరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి కాలేజీల బంద్

### ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన

### సీఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 15:** ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఐటిశృాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు- స్పష్టంగా తేలినట్టు- తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు- దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలించేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

## రాష్ట్రానికి సరపడా యూరియా కేటాయించండి

### కేంద్ర కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాకు తుమ్మల వినతి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 15:** రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా వీలైనంత త్వరగా కేటాయించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీ లో కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాని కలిసి కోరినట్లు వెల్లడించారు. దేశీయ యూరియా ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేని నేపథ్యంలో విదేశాల నుండి దిగుమతియ్యే యూరియాలో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని కార్యదర్శి తెలిపారు. తెలంగాణ రైతుల అవసరాలకు సరిపడా యూరియాను వీలైనంత త్వరగా కేటాయించి, పంపిణీ అయ్యేలా చూడాలని ఢిల్లీలోని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను ఈ పది రోజుల్లో సరఫరా చేయాలని, వివిధ కారణాలతో యూరియా దిగుమతి ఆశించిన స్థాయిలో లేదని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ప్రస్తుతం రాష్ట్రంలో సాగులో ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యవసరం. ముఖ్యంగా ఈ పదిహేను రోజులు వ్యవసాయ సీజన్‌లో కీలకమైనవి. ఈ సమయంలో రైతులకు ఎరువులు అందుబాటు-లో లేకపోతే పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి. అందువల్ల యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగేలా చూడాలని కేంద్రాన్ని కోరాం' అని తెలిపారు. అలాగే అంతకు ముందు నెలల్లో ఏర్పడిన యూరియా లోటు-ను పూడ్చే విధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరామని చెప్పారు. అలాగే రానున్న 10 రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కోరగా.. ఈ వారంలో 80 వేల మెట్రిక్ టన్నులను సరఫరా చేస్తామని రజత్ కుమార్ మిశ్రా చెప్పారని అన్నారు. ఓడల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి అన్నారు. ఈ కేటాయించిన యూరియా త్వరలోనే రాష్ట్రానికి చేరుకుంటుందని, దీంతో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో, సెప్టెంబర్ మొదటి 15 రోజులలోనే 1,04,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసినట్లు- అవుతుందని మంత్రి వివరించారు. మిగతా మొత్తం కూడా పంపించడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రిగారు అన్నారు. దేశీయ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోయినా, దిగుమతుల ద్వారా తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తామని కేంద్ర కార్యదర్శి హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల



**హుజూరాబాద్, సెప్టెంబరు 15 :** తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తోందని అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో రూ.9 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నట్లు చెప్పారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వందశాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి.. పాత విధానంలోనూ రీయింబర్స్‌మెంట్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని చూడలేదు. సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఒక సంవత్సరం ముందు నిల్వ చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తింది. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టకుండా ఎరువులు వచ్చే మార్గంపై దృష్టి పెట్టాలని ఈటల సూచించారు.

# విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం


- ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లింపులో అలసత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి ఆగ్రహం



**మంచిర్యాల, సెప్టెంబరు 15:** ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లం తామేనని సంకలు గుద్దుకున్న కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే కాలేజీలు మూతపడి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు కనబడటం లేదా? రాష్ట్ర బడ్జెట్ లో నుండి రూ.8 వేల కోట్ల రూపాయలు చెల్లించలేరా? అంటూ ప్రశ్నించారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంవల్ల రాష్ట్రంలోని 15 నుండి 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడింది. గత పదేళ్లపాటు కేసీఆర్ ఫీజు రీయంబర్స్ మెంట్ ఇయ్యక తిప్పలు పెట్టారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కు బ్రాండ్ అంబాసిడర్ మేమేనని ఇన్నాళ్లు సంకలు గుద్దుకున్న కాంగ్రెసోళ్లు 20 నెలలుగా ఆ బకాయిలియ్యకుండా మోసం చేస్తున్నరు. ? కేసీఆర్‌కు, మీకు తేడా ఏముంది? పంజాబ్ పోయి చెక్కులిచ్చి బౌన్స్ చేసి తెలంగాణ పరువును బజారున పడేస్తే.. ఈ కాంగ్రెసోళ్లు టోకెన్ల మీద టోకెన్లు ఇస్తూ మోసం చేస్తున్నరే తప్ప పైసా ఇయ్యడం లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి ఈ రాష్ట్రంలో ఏటా 15 లక్షల మందికిపైగా పేద విద్యార్థులు డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ వంటి ఉన్నత కోర్సులను చదువుకుంటున్నరు. నాలుగైదు ఏళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ పైసలు చెల్లించకపోతే వాళ్ల పరిస్థితి ఏంది? ఫీజు రీయంబర్స్ మెంట్ ఉందనే ఉద్దేశంతోనే ఉన్నత విద్యా కోర్సుల్లో చేరిన విద్యార్థులు ఇయాళ నడిరోడ్డున పడ్డరు. ఫీజుల కట్టకపోవడంవల్ల కాలేజీలు మెడపట్టి బయటకు నెట్టేస్తున్నయి. ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్నరు కదా? విద్యార్థుల కోసం 8వేల కట్టలేరా? కాలేజీలు బంద్ అయితే విద్యార్థులు ఎటు పోవాలి? వాళ్ల భవిష్యత్తును రోడ్డున పడేస్తారా? అని మండిపడ్డారు.

# డిమాండ్ కు అనుగుణంగా స్లాట్స్ పెంచేలా చూస్తాం

- పారదర్శకతతో పాస్ పోర్టు జారీ చేస్తున్న అధికారులకు అభినందనలు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్




**కరీంనగర్, సెప్టెంబర్15:** పాస్ పోర్టు దరఖాస్తుదారుల డిమాండ్‌కు అనుగుణంగా కరీంనగర్‌లో బుకింగ్ స్లాట్లు పెంచేలా చూస్తామని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్‌లో ఆధునికరించిన రీజనల్ పాస్ కోర్టు నూతన కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో తెలంగాణలో ఐదు పాస్ కోర్టు జారీ కేంద్రాలు మంజూరు అయితే అందులో కరీంనగర్ ఒకటని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన కార్యాలయంలో హైదరాబాద్ ఆఫీస్ తరహా అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. 2022లో అప్పటి కేంద్ర మంత్రిని కలిసి ఈ పాస్పోర్ట్ కార్యాలయం అప్ గ్రేడ్ అయ్యేలా చూశానని అన్నారు. దేశవ్యాప్తంగా గతంలో కేవలం 150 పాస్ కోర్టు జారీ కేంద్రాలు మాత్రమే ఉండగా వీటి సంఖ్య ఇప్పుడు 550 కి చేరిందని తెలిపారు. గతంలో ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్న పాస్పోర్టు ప్రక్రియ ఇప్పుడు సులభతరమైన విషయాన్ని గుర్తు చేశారు. కేవలం పది రోజుల్లోనే పాస్పోర్టు జారీ అవుతోందని తత్కాల్లో అయితే రెండు రోజుల్లోనే పొందవచ్చని తెలిపారు. కరీంనగర్ నుండి విదేశాలకు ఎక్కువమంది ఉపాధి ఉద్యోగం విద్య టూరిజం కోసం వెళ్తుంటారని, ఇప్పుడున్న స్లాట్ ను 500 స్లాట్ కు పెంచేలా కేంద్ర అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. పాస్‌పోర్టు జారీ ప్రక్రియ పారదర్శకతలో తెలంగాణ ఐదో స్థానంలో ఉండడం గొప్ప విషయమన్నారు. అందుకు కృషి చేస్తున్న పాస్ పోర్టు అధికారులు సిబ్బందికి అభినందనలు తెలిపారు. 2024లో 9 లక్షలా 500 పాస్‌పోర్టులు తెలంగాణలో జారీ అయ్యాయని అన్నారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2009-14 లో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు పాస్ పోర్ట్ కార్యాలయాన్ని తీసుకొచ్చి మున్సిపల్ భవనంలో ప్రారంభించామని అన్నారు. ఇక్కడికి పాస్ పోర్ట్ ఆఫీస్ రావడానికి ఢిల్లీలో ఎంతో ప్రయత్నించానని అన్నారు. ఇప్పుడు పాస్ పోర్ట్ కార్యాలయంలో 250 స్లాట్స్ తో నడుస్తున్నదని, కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తో 500 స్లాట్స్ ఇచ్చే మౌలిక సదుపాయాలు ఈ కార్యాలయానికి తీసుకొచ్చారని అన్నారు. అదేవిధంగా ఇప్పుడున్న 250 స్లాట్స్ ను దానిని 500 స్లాట్స్ చేయాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయం ద్వారా త్వరగా పాస్ పోర్ట్ పని పూర్తవుతోందని తెలిపారు. పాస్ పోర్ట్ కార్యాలయానికి స్థల సేకరణ పూర్తి చేసుకొని సొంత భవనం నిర్మించుకోవలసిన అవసరం ఉందన్నారు. పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ఆధునీకరించిన కేంద్ర మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పాస్‌పోర్టు ఆఫీసర్ స్నేహజ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన పదిమందిపై వేటేయండి

- స్పీకర్‌ను కోరిన బిఆర్ఎస్ పార్టీ
- అదనపు కార్యదర్శికి ఆధారాలు సమర్పించిన జగదీశ్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబరు 15:** పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు- బిఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. శాసనసభ ప్రాంగణానికి వెళ్లిన ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శాసనసభ అదనపు కార్యదర్శి ఉపేందర్‌రెడ్డిని కలిశారు. తమ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్లు- ఆధారాలు అందించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణను అధికారులు మాకు తెలియజేశారు. వారి వివరణపై భారత రాష్ట్రసమితి పార్టీ నిర్ణయం చెప్పాలని మాకు మూడు రోజులు గడువు ఇచ్చారని అన్నారు. మేం సుప్రీంకోర్టుకు వెళ్ళడంతో ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. స్పీకర్ పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దాంతో కొంతమంది ఎమ్మెల్యేలు 'మేం అమాయకులం, కేసీఆర్‌పైన నమ్మకం ఉంది' అని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. దాంతో స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాన్ని మాకు పంపిస్తూ మూడు రోజుల్లో మమ్మల్ని సమాధానం ఇవ్వాలని కోరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఎక్కువ రోజులు సమయం ఇచ్చిన స్పీకర్ మాకు మాత్రం మూడు రోజులే సమయం ఇచ్చారు. స్పీకర్ గడువు ఇచ్చిన మూడు రోజుల్లోనే మేం సమాధానం ఇచ్చాం' అని అన్నారు. మేం పార్టీ మారలేదని, సీఎం దగ్గరకు వెళ్తే మా మెడలో మూడు రంగుల కండువా కప్పారని పార్టీ మారిన ఎమ్మెల్యేలు అమాయకంగా చెప్పారు. వారు అమాయకత్వాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ సభలు, సమావేశాల్లో పదిమంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం మాటలను ఏఐ ద్వారా ఏమైనా మార్ఫింగ్ చేశారా.. నా నియోజకవర్గంలో సమస్యలు ఉన్నాయంటే సీఎం మా ఇంటికి వచ్చారని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్‌పై నమ్మకం ఉంటే కేసీఆర్ ఫోటో, కేసీఆర్ కండువా ఉండాలి కదా..? అభివృద్ధి కోసం సీఎంను కలిసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి రాహుల్ గాంధీ, మహేష్ కుమార్ గౌడ్‌ను ఎందుకు కలిశారని ప్రశ్నించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ 'నేను నియోజకవర్గ అభివృద్ధి కోసం వెళ్తే సడెన్‌గా సీఎం కండువా కప్పారని చెప్పారు. మరి సంజయ్ పేపర్ ప్రకటనల్లో కాంగ్రెస్ నేతలు ఎందుకు ఉన్నారు..? గాంధీ భవన్, కాంగ్రెస్ పార్టీ మీటింగ్స్ లో పాల్గొంటే అభివృద్ధి ఎట్లా అవుతుంది..? వ్యక్తిగత ప్రయోజనాల కోసం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. మేము తప్పుచేసి పార్టీ మారామని నియోజకవర్గ ప్రజల ముందు ఒప్పుకోవాలి. మేం పార్టీ మారలేదని కేసీఆర్ దగ్గర పిటిషన్ పెట్టు-కోండి. నోటీ-సులు వచ్చాక కేసీఆర్ దగ్గరకు రావాల్సిన పదిమంది ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి దగ్గరకు ఎందుకు వెళ్లారు..? ఎన్ని చేసినా పదిమంది ఎమ్మెల్యేలు తప్పించుకోలేరు. వాళ్లు దొరికిపోయిన దొంగలు. సీఎం రేవంత్ రెడ్డి మాటలతో దొరికి తప్పించుకున్నారు. మేం తప్పించుకోలేమా అని ఎమ్మెల్యేలు అనుకుంటు-న్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ. పదిమంది ఎమ్మెల్యేలు ఇక్కడ తప్పించుకున్నా కోర్టు ముందు తప్పించుకోలేరు' అని అన్నారు. ఉప ఎన్నికలు రావడం ఖాయం. మీకు రాజకీయ భవిష్యత్ లేకుండా ప్రజలు చేయడం ఖాయం. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ విదేశాల్లో ఉండటంతో వచ్చిన తర్వాత స్పీకర్‌కు ఆధారాలు సమర్పిస్తారు. కోర్టు ఇచ్చిన గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి. కోర్టు గడువు ఉన్నందున ఎక్కువ రోజులు సమయం లేదని, మూడు రోజుల్లో చెప్పాలని స్పీకర్ మమ్మల్ని కోరారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఫోటోలను మీడియా మార్ఫింగ్ చేసిందా...? బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పార్టీ మారారు అని మీడియాలో వచ్చింది కదా..? ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ- చేసినా ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదు. పదిమంది ఎమ్మెల్యేలపై చర్యలు త్వరగా తీసుకోవాలని మేం కోరుతున్నాం' అని జగదీష్‌రెడ్డి అన్నారు.



# కవితతో విష్ణువర్ధన్ రెడ్డి భేటీ

## జూబ్లీహిల్ ఉప ఎన్నికపై మంతనాలు

**హైదరాబాద్,సెప్టెంబరు 15:** మాజీ ఎమ్మెల్యే, దివంగత పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ సెగ్మెంట్ ఉప ఎన్నిక జరగనున్న నేపథ్యంలో వీళ్లిద్దరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. పీజేఆర్ వారసుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన విష్ణువర్ధన్ రెడ్డి ఖైరతాబాద్ నుంచి 2008లో నిర్వహించిన ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తర్వాత 2009లో జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు. 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన విష్ణు ఓటమి చెందారు. అప్పుడు దివంగత గోపీనాథ్ బీఆర్ఎస్ తరపున విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి టికెట్ ఆశించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నిరాకరించడంతో ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్‌కు రాజీనామా చేసి కేసీఆర్‌ను కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ లో చేరినప్పటికీ రాజకీయంగా మాత్రం అంత చురుకుగా ఉండటం లేదు. మాగంటి మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలు రావడంతో బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న విష్ణును కవిత కలుసుకోవడం ఆసక్తిగా మారింది. వీళ్లిద్దరి మధ్య ఉప ఎన్నికపైనే ప్రధానంగా చర్చ జరిగినట్టు- సమాచారం. మీటింగ్ తర్వాత బయటికి వచ్చిన విష్ణు మీడియాతో మాట్లాడారు. తాను కేటీ-ఆర్ వెంటే ఉంటానని, పెద్దమ్మ ఉత్సవాలకు ఆహ్వానించేందుకు మాత్రమే కవిత ఇంటికి వెళ్లినట్టు- చెబుతున్నారు. అనంతరం జరిగిన వెంగళరావ్ నగర్ డివిజన్ సమావేశంలోనూ విష్ణు పాల్గొన్నారు.

### ఫీజురియంబర్స్‌మెంట్లో కమిషన్ల కక్కుర్తి: కవిత

చదువులను కాంగ్రెస్ కమిషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్ సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె ట్వీట్ చేశారు. 20 శాతం కమిషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాండ్ చేస్తున్నారని... దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమిషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్ లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయాయని వివరించారు. కాలేజీలు మూతపడితే చదువుకు ఆడబిడ్డలు దూరం కానున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గప్పాలు కొట్టి ఆడబిడ్డలను చదువులకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# కేటీఆర్ పరువునష్టం దావాపై బండి సంజయ్‌కు సమన్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 15:** కేంద్రమంత్రి బండి సంజయ్‌పై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ నిరాధార వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ కేటీఆర్ ఇటీవల పిటిషన్ వేశారు. తనకు బహిరంగ క్షమాపణతో పాటు రూ.10 కోట్లు- చెల్లించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టు సోమవారం విచారణ జరిపింది. డిసెంబర్ 15న ఈ కేసు విచారణకు హాజరు కావాలని బండి సంజయ్‌కు సమన్లు జారీ చేసింది.

# మంచిర్యాలలో వందేభారత్‌కు హాల్ట్

**మంచిర్యాల,సెప్టెంబర్ 15 :** వందేభారత్ రైలు స్టాపేజీతో మంచిర్యాల జిల్లా ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందేభారత్ స్టాపేజీని కేంద్ర మంత్రి బండి సంజయ్, తెలంగాణ మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. పార్లమెంట్‌లో తనకు అవకాశం వచ్చినప్పుడు మొదటి విషయం మంచిర్యాలలో వందేభారత్ ఆపాలని ప్రస్తావించినట్లు- ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. రైల్వే అనుసంధానం ద్వారా ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మంత్రి వివేక్ వెల్లడించారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో నిర్వహణ లోపాలతో ఇక్కడి రైతులకు యూరియా ఇబ్బందులు తప్పట్లేవని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణకు అన్ని రకాల నిధులు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు.

# గిరిజన ఆచారాల మేరకే మేడారం అభివృద్ధి

## పూజారుల సూచనలతోనే పనులు

## విమర్శకులు హద్దులు మీరొద్దన్న సీతక్క

ములుగు,సెప్టెంబర్ 15(ఆర్ఎన్ఎ): పగిడిద్దరాజు, గోవిందరాజు వంశస్తుల ఆచారాలు, సంప్రదాయాల ప్రకారమే మేడారం సమ్మక్క- సారలమ్మ ఆలయ నిర్మాణ పనులు ఉంటాయని మంత్రి సీతక్క తెలిపారు. వెయ్యేళ్ల చరిత్ర గల మేడారం దేవాలయ విశిష్టత మరో వెయ్యేళ్లపాటు- వెలుగొందేలా అభివృద్ధి పనులు చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ మేరకు మేడారం కీర్తి, గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసేలా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాల ప్రకారమే జరుగుతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మేడారంలో పర్యటించి సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణ, అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి విషయానికి కొస్తే డిజైన్ రూపకల్పనలో ఎవరి ప్రమేయం ఉండదు. పూజారులు, స్థానికుల అభిప్రాయం మేరకే డిజైన్లు రూపొందిస్తాం. పూజారుల ఆలోచనల మేరకే ఆయన అభివృద్ధికి అడుగులు వేస్తాం. సమ్మక్క-సారలమ్మ తల్లులపై సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో నమ్మకం ఉంది. తల్లుల దీవెనలతో ఇక్కడి నుంచి పాదయాత్ర చేసి తాను అధికారంలోకి వచ్చినట్టు- ముఖ్యమంత్రి ఎన్నోసార్లు చెప్పారు. భక్తులకు మరింత సులభంగా తల్లుల దర్శన భాగ్యం కల్పించేందుకు పూజారుల సూచన మేరకు గుడి విస్తీర్ణాన్ని పెంచుతున్నామని వివరించారు. యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టి మహాజాతర లోపు నిర్మాణాలు పూర్తి చేస్తాం. ఆదివాసీ జాతి బిడ్డగా నేను, సమ్మక్క-సారలమ్మ తల్లుల భక్తుడిగా సీఎం రేవంత్ ప్రత్యేకంగా దృష్టి సారించి మేడారం గుడిని అభివృద్ధి చేస్తున్నాం. మేడారంలో భక్తులకు తల్లుల దర్శనంతోపాటు-, వారి త్యాగాల చరిత్రను తెలియచెప్పేలా ఏర్పాట్లు- చేస్తున్నాం. త్వరలోనే మేడారంలో రేవంత్ రెడ్డి పర్యటించి అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. పూజారులు చెప్పినట్లే నడుచుకుంటున్నాం. ఎక్కడా బయట వ్యక్తుల ప్రమేయం ఉండదు. తప్పుడు ప్రచారం చేస్తే తల్లుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని విమర్శకులను హెచ్చరించారు.

## సంపాదకీయం



# పాలకులు అధికార దాహం వీడాలి!

దేశంలో దాదాపు ఏడెనిమిదేళ్ల పాటు జిఎస్టీతో వాతలు పెట్టిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు, అందులో కొంత తగ్గించి నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు అంటోంది. ఆషాడం సేల్ లాగా తగ్గించి అమ్ముకోవడం అన్నది గుర్తుకు వస్తోంది. నిజానికి జిఎస్టీ ప్రకటించినప్పుడు అతిపెద్ద సంస్కరణగా అభివర్ణించారు. ఇప్పుడేమో రాబోయే తరం కోసం సంస్కరణ అంటున్నారు. ఇంతకాలం నెత్తీనోరు మొత్తుకున్నా జిఎస్టీ తగ్గించలేదు. ఇన్సూరెన్స్‌లపైనా జిఎస్టీ విధించారు. దాదాపు 11 ఏళ్ల తరవాత ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ..వారు అలా చేశారని..ఇలా చేశారని విమర్శిస్తూ పాలన సాగించడం సిగ్గుచేటు. జిఎస్టీ తగ్గింపులే కాదు...నిరుద్యోగ సమస్యకు కూడా పరిష్కారం చూపాలి. అలాగే ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలి. యూరియ కొరతతో రైతులు నానా అగచాట్ల పడుతున్నా, వారు తిరుగుబాటు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదో హెచ్చరికగా చూడాలి. రైతాంగం పట్ల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చూడాలి. ధరలను అదుపు చేయడం, నిరుద్యోగం లేకుండా చూడడం, పండించిన ధాన్యం లేదా వ్యవసాయ ఉత్పత్తులు కొనేలా మార్కెట్ సౌకర్యం కల్పించడం చేయాలి. బంగారం ధరలు పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ కారణాలు చూపి తప్పించుకోకుండా ఎందుకిలా పెరుగుతున్నాయో విశ్లేషించాలి. అలాగే రాజకీయ పెత్తనం తగ్గాలి. రాజకీయంగా ఎంపిలు, ఎమ్మెల్యేలే జీతభత్యాలు తగ్గాలి. ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం 4-5 లక్షల మధ్య నెలవారీ చెల్లింపులు అధికంగా భావించాలి. డబుల్ పెన్షన్లు వెంటనే ఆగాలి. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఖర్చులు తగ్గించు కోవాలి. ఆస్తులు అమ్ముకోవడం ద్వారా ఆస్తులు సమకూర్చాలన్న భవన సరికాదు. పొరుగుదేశాల్లో ఆందోళనలు కనువిప్పు కావాలి. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో ప్రజల తిరుగుబాటుకు కారణాలు తెలుసుకుని మనవద్ద కూడా అలాంటివి జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. చిన్నదేశాల్లో అస్థిరతకు విదేశీ హస్తం కూడా కారణం ఉండవచ్చు. అయితే ప్రజల్లో అసంతృప్తి, అసహనం గూడుకట్టుకొని ఉండడం వల్లనే తిరుగుబాట్లు వస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో విదేశీ శక్తి కూడా తోడవుతుండవచ్చు. ఎందుకంటే ధరలు, అణచివేత, నిరుద్యోగం, రైతుల సమస్యలు ఇత్యాదివన్నీ ప్రజల్లో ఆందోళనకు కారణంగా చూడాలి. ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు తన ప్రభుత్వానికి ఇబ్బంది ఏర్పడినప్పుడల్లా విదేశీ హస్తం అని నిందించేవారు. ఇప్పుడు మోడీ కూడా పదేపదే కాంగ్రెస్‌ను బూచిగా చూపి తప్పించుకో జూస్తున్నారు. ప్రభుత్వాలు, వ్యవస్థలలో అవినీతి పెరిగిపోవడం వల్లనే మన దేశం అభివృద్ధి చెందాల్సి నంతగా చెందలేదు. రాజకీయ లాలూచీ, అవినీతి కారణంగా దేశం భ్రష్టు పట్టిపోతోంది. రాజ్యాంగబద్ధ సంస్థలలో కూడా అవినీతి చొరబడటం వల్ల సామాన్యులకు న్యాయం దొరకని దుస్థితి ఏర్పడింది. వివేకా నందరెడ్డి హత్య జరిగి ఆరేల్లయినా తేల్చలేక పోయారు. సిబిఐ, ఇడి కేసులు కూడా ఏమీ తేల్చడం లేదు. కాళేశ్వరం,ఇ-కార్ రేసులో అవినీతిని నిగ్గు తేల్చడం లేదు. కేసులే అపరిష్కృ తంగా ఉన్నాయంటే న్యాయ వ్యవస్థపైన, ప్రభుత్వాలపైన ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుందన్నది పాలకులు ఆలోచన చేయాలి. నేపాల్‌లో కేవలం ఒక్క కారణంతోనే తిరుగబాటు రాలేదు. ప్రభుత్వంపై ప్రజల్లో అప్పటికే అసంతృప్తి గూడుకట్టుకొని ఉంది.అనేక అంశాలు ఇందుకు తోడయ్యాయి. శ్రీలంకలో కూడా ఆ దేశ అధ్యక్షుడి భవనంపై ప్రజలు దాడి చేసి అధ్యక్షుడి బెడ్ రూంలోనూ, స్నానాల తొట్టిలోనూ కూర్చొని ఫొటోలకు పోజులిచ్చారంటే ప్రభుత్వంపై ఎంత విరక్తి చెందారో అర్థం చేసుకోవచ్చు. ఆ తిరుగు బాట్ల తర్వాత శ్రీలంక, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాలు మారినా ప్రజల జీవితాలు మాత్రం బాగుపడలేదు. గతంలో విప్లవాలన్నీ పాలకులు అవినీతి, అక్రమాలు,నిరంకుశంపైనే వచ్చాయి. మనదవేశంలో రోజువారీ

కేసులన్నీ రాజకీయాల కు సంబంధించినవిగానే ఉంటున్నాయి. వాటి చుట్టే కోర్టు తీర్పులు తీరుగుతు న్నాయి. అనేక కేసుల్లో న్యాయం దక్కడం లేదన్న ఆందోళన ప్రజల్లో ఉంది. ఇవన్నీ కూడా మననం చేయాలి. సమీక్షించాలి. అందువల్ల న్యాయ వ్యవస్థపైనా ఇక్కడి ప్రజలు విశ్వాసం కోల్పోకుండా భరోసా నింపాలి. కొంతకాలంగా శ్రీలంక, నేపాల్..బంగ్లాదేశ్ దేశాలలో చోటుచేసుకున్న ప్రజల ధర్మాగ్రహం నుంచి మన పాలకులు, రాజ్యాంగ వ్యవస్థల అధిపతులు నేర్చుకోవాల్సిన పాఠాలు అనేకం ఉన్నాయి. మన దేశం భిన్న జాతులు, భిన్న మతాలు, భిన్న సంస్కృతులు, భిన్న భాషల సమాహారం కనుక ఆ చిన్న దేశాలలో వలే తిరుగుబాట్లు చేయరని నమ్మరాదు. రైతుల ఉద్యమాన్ని తక్కువగా చూడరాదు. ఇందిరాగాంధీ వంటి శక్తిమంతమైన నేత కూడా ప్రజాగ్రహానికి గురికాక తప్పలేదు. ఎందుకంటే కేంద్ర రాష్ట్రాల్లో విపరీతమైన అవినీతి పెరిగింది. లంచగొండి తనం వేళ్లూనుకుపోయింది. ఏపనికీ లంచం లేనిదే ఫైలు కదలడం లేదు. రాజకీయ నేతలు విలాసాలకు అలవాటు పడ్డారు. అందుకే ప్రజలు పాలకులపై ప్రజలు విశ్వాసం కోల్పోతు న్నారు. ఆయా వ్యవస్థలపై ప్రజల్లో అసంతృప్తి గూడుకట్టుకుంటోంది.అధికారం లక్ష్యంగా సంక్షేమం పేరిట హద్దుమీరి ప్రజా ధనాన్ని పంచి పెట్టడంపై పన్ను చెల్లింపుదారులు ఆగ్రహంగా ఉన్నారు. ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రజలను సోమరులుగా మార్చే పథకాలను ప్రవేశపెట్టే అధికారం రాజకీయ నాయకులకు లేదు. ప్రజాధనానికి కాపలా ఉండి కేర్‌టేకర్‌గా పనిచేయాల్సిన వారు విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు. సామాన్యులకు న్యాయం ఎండమావిగా మారుతోంది. అధికార దుర్వినియోగం హద్దుమీరుతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత అటు పాలకులు, ఇటు రాజ్యాంగ సంస్థల అధిపతులపై ఉంది. న్యాయాధికారులు, న్యాయమూర్తులు ఈ వాస్తవాన్ని గుర్తించి బాధితులకు సత్వర న్యాయం అందిస్తే ప్రజల్లో విశ్వాసం పెరుగుతంది. అలాగే రాజకీయా నాయకులు తమ అతిని వదులుకుని ప్రజలకోసం, దేశం కోసం పనిచేయడం అలవాటు చేసుకోవాలి. లేకుంటే ప్రజాగ్రహం తప్పదు.

# వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకీలక ఆదేశాలు

- పలు సవరణల్లో ఆంక్షలు విధిస్తూ ఆదేశాలు
- చట్టసవరణను నిలిపివేయాలన్న పిటిషన్లపై విచారణ



**న్యూఢిల్లీ,సెప్టెంబరు15:** వక్ఫ్ సవరణచట్టం-2025 లో కీలక ప్రొవిజన్‌ను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కనీసం ఐదేళ్లపాటు- ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుందన్న దానిని నిలిపివేసింది. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు- నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసేవరకు ఇది అమల్లో ఉండదని చెప్పింది. అదే సమయంలో వక్ఫ్(సవరణ)చట్టం-2025పై మొత్తంగా స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కొన్ని సెక్షన్లకు మాత్రం కొంత రక్షణ అవసరమని వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని కోర్టు పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్‌లో అత్యధికంగా ముగ్గురు లేదా నలుగురు ముస్లిమేతర సభ్యులు ఉండాలని చెప్పింది. ఇక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ముస్లిమే ఉండటం మంచిదని పేర్కొంది. ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం-2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. ముస్లింల ఆస్తిని మెల్లగా లాగేసుకొనేందుకే అని వీటిల్లో ఆరోపించాయి. ఇక కేంద్రం మాత్రం పబ్లిక్, ప్రైవేటు- ఆక్రణలకు గురికాకుండా రక్షించడానికి అని వాదించింది. వాస్తవానికి ఈ కేసు ఏప్రిల్‌లో పార్లమెంట్ ఈ బిల్లును క్లియర్ చేసిన గంటల్లోనే సుప్రీంకోర్టుకు చేరింది. ముఖ్యంగా కోర్టులతో వక్ఫ్ ఆస్తిగా గుర్తించినవి, వ్యక్తులు, డీడ్ల ఆధారంగా వక్ఫ్ అయిన ఆస్తుల డీనోటిఫై అధికారాలను దీనిలో ప్రశ్నించారు.

# చట్టబద్ధత లోపిస్తే మొత్తం ప్రక్రియను రద్దు చేస్తాం

### కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం హెచ్చరిక

### బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు15:** అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ పక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్‌కు వ్యతిరే ఒకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ పక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగబద్ధ సంస్థ అయినా ఎన్నికల సంఘం బీహార్ సర్ పక్రియలో చట్టం, తప్పనిసరి నియమాలను పాటిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్ సర్ ప్రక్రియపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. తుది తీర్పు దేశవ్యాప్త సర్ ప్రక్రియకు వర్తిస్తుందని పేర్కొంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేక పోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

# చిత్ర నిర్మాణ అనుమతులు ఇక మరింత సులవు

### సింగిల్ విండో ద్వారా అనుమతుకు వెబ్‌సైట్

### చిత్రప్రముఖులతో దిల్‌రాజ్ సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబర్ 15:** తెలంగాణా రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణ, సినిమాల చిత్రీకరణల కు కావాల్సిన పలు అనుమతులు, సినిమా థియేటర్ ల నిర్వహణకు పొందాల్సిన అనుమతులు, సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులన్నీ ఒకే విండో ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ రూపొందిస్తోంది. ఈ సులభతర అనుమతులపై రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్ సైట్ పై సోమవారం సంబంధిత శాఖలు, ఫిలిం ఇండస్ట్రీ ప్రతినిధులతో ప్రత్యేక వర్క్-షాప్ జరిగింది. బేగంపేట్ టూరిజం ప్లాజా లో జరిగిన ఈ వర్క్ షాప్ కు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, తెలంగాణ ఎఫ్.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్ ప్రియాంక, టూరిజం కార్పొరేషన్ ఎం.డీ వల్లూరు క్రాంతిలతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఫ్.డీ.సి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చేయూతనిస్తున్నారని, ఈ సదావకాశాన్ని సినీ పరిశ్రమ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సినీ నిర్మాతలు కేవలం స్క్రిప్ట్ తో వస్తే వారి సినిమా నిర్మాణానికి కావాల్సిన షూటింగ్ లొకేషన్లు, వారికి వివిధ శాఖలనుండి కావాల్సిన అనుమతులు, సినీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక విభాగాలు, టెక్నీషియన్లు, హైదరాబాద్ తోపాటు- రాష్ట్రంలోని వివిధ నగరాల్లో అందుబాటులో ఉన్న హోటళ్లతో పాటు- సంపూర్ణ సమాచారంతో ఈ వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఒక విధంగా చెప్పాలంటే, ఈవిధమైన సౌలభ్యం మొట్టమొదటిసారిగా తెలంగాణాలో మాత్రమే రూపొందిస్తున్నామని దిల్ రాజు అన్నారు. దీనితోపాటు-, సినిమా థియేటర్ల నిర్వహణకు కావాల్సిన బీఫామ్ జారీ విధానాన్ని కూడా ఆన్ లైన్ ద్వారా పొందే సులభతరం విధానాన్ని ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. సినిమా థియేటర్ల నిర్వహణకు ఇప్పటివరకు నగరాల్లో అయితే సంబంధిత పోలీసు కమిషనర్లు, జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో అయితే ఆయా జిల్లాల అడిషనల్ కలెక్టర్లు జారీ చేసేవారని, ఇకనుండి ఈ అనుమతులన్నింటినీ ఆన్ లైన్ విధానం ద్వారా జారీచేయడానికి రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ తో చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ వెబ్-సైట్ రూపకల్పనకు సంబంధించి తగు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా చిత్ర పరిశ్ర ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులను ఆయన కోరారు. ఈ వెబ్ సైట్ ను పూర్తి స్థాయిలో రూపొందించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిలతో ప్రారంభిస్తామని తెలియచేసారు.

# కళాశాలల యాజమాన్యలతో చర్చలు సఫలం

### నేటినుంచి యధావిధిగా కాలేజీల ప్రారంభం

### దీపావళి లోగా 1200 కోట్ల బకాయిల విడుదల

**హైదరాబాద్, సెప్టెంబర్ 15:** తెలంగాణలోని వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు సఫలమయ్యాయి. దీపావళిలోగా రూ.1200 కోట్ల బకాయిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఫీజురియింబర్స్‌మెంట్ అంశంపై మంత్రులు భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో జరిపిన చర్చలు ముగిశాయి. ఫీజురియింబర్స్‌మెంట్ అంశంపై మంత్రులు భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో జరిపిన చర్చలు ముగిశాయి. చర్చలు సఫలం కావడంతో తరగతుల బంద్‌ను ఉపసంహరించుకున్నట్లు వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. దీంతో మంగళవారం నుంచి తరగతులు యథాతథంగా కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం మల్లు భట్టివిక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికే టోకెన్లు ఇచ్చిన రూ.600 కోట్ల నిధులు ఈ వారంలోనే విడుదల చేస్తామని హామీ ఇచ్చాం. ఫీజు రియింబర్స్‌మెంట్ రేషనలైజేషన్ కోసం ఒక కమిటీ- వేయాలని నిర్ణయించాం. మా విజ్ఞప్తి మేరకు కళాశాలల బంద్‌ను విరమించుకున్నట్లు- యాజమాన్యాలు చెప్పాయి. బంద్ విరమణకు ముందుకొచ్చిన యాజమాన్యాలకు ధన్యవాదాలని తెలిపారు.

# పేద ప్రజలకు అండగా నిలబడ్డాం

### వారి సంక్షేమమే మా ధ్యేయం:మోడీ



**పాట్నా,సెప్టెంబర్ 15 :** పేద ప్రజలను ఆదుకోవడమే తన ధ్యేయమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు కోట్ల పక్కా గృహాల పంపిణీ చేపట్టామని, మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నట్లు- వెల్లడించారు. బిహార్‌లోని పూర్ణియాలో దాదాపు రూ.36 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన అనంతరం ప్రసంగించారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల హయాంలో రాష్ట్రంలో దుష్పరిపాలన సాగిందంటూ మండిపడ్డారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీలకు ప్రజలు తగిన సమాధానం చెబుతారన్నారు. బిహార్ లో ప్రతిపక్షాలు చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నాయి. కానీ, మా సర్కారు వారిని తరిమేస్తుంది. ఆర్జేడీ, కాంగ్రెస్ ల పాలనాపరమైన వైఫల్యాల కారణంగా రాష్ట్రం చాలా నష్టపోయింది. రాష్ట్రాభివృద్ధిని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆ పార్టీల నేతలు కేవలం తమ కుటుంబాలను పట్టించుకుంటారు. నేను మాత్రం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా విశ్వాస్'ను నమ్ముతానని మోదీ పేర్కొన్నారు. అంతకుముందు పూర్ణియా విమానాశ్రయంలో తాత్కాలిక టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం నీతీశ్ కుమార్, పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌లతో గతంలో పొత్తులు కుదుర్చుకోవడంపై చింతిస్తున్నట్లు- సీఎం నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. అధికారాన్ని పంచుకున్నప్పుడల్లా ఆ పార్టీలు దుర్మార్గాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని సభా వేదికగా ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు. బిహార్‌లో తొలిసారి 2005లో జేడీయూ- భాజపా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసింది. సొంత పార్టీ నేతల బలవంతంతో ఒకటి రెండుసార్లు వేరే కూటముల్లో చేరాను. కానీ, అదంతా గతం. ఆ పార్టీలతో ఎప్పుడూ సౌకర్యంగా లేను. అధికారాన్ని పంచుకున్నప్పుడల్లా దుర్మార్గంగా వ్యవహరించాయి. ఇప్పుడు తిరిగి వచ్చాను. ఇకపై ఎక్కడికీ వెళ్లనని వ్యాఖ్యానించారు.

# వాట్సాప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు



మొదటి పేజీ తరువాయి

దానికి నిధులు కేటాయించక పోతే ఇబ్బందులు వస్తాయని చెప్పుకొచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పామని.. అదే విధంగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశామని ఉద్ఘాటించారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంలో భాగంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థికసాయం చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏడుగురు పిల్లలు ఉన్న తల్లికి కూడా ఈ పథకాన్ని వర్తింప చేశాం. ఆ కుటుంబాల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. ?విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి.

ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు... కానీ స్త్రీశక్తి పథకం సఫలమైందని బాబు అన్నారు. 50 శాతం మహిళలను వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృథా అవుతున్నాయి.

పనిచేయగల వారిని సమర్థంగా వినియోగించుకుంటే జీఎస్డీపీ పెరుగుతుంది. ఉచిత బస్సు ప్రయాణం – స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుందన్నారు. ఈ పథకం అమలు తర్వాత 90 శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. దీపం – 2 పథకం ద్వారా.. ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేలు ఇచ్చాం. మూడు విడతల్లో రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తాం. పీపీపీ విధానంలో పోర్టులు, ఇన్‌ఫ్రా పెరిగింది. ఆర్థిక అసమానతలు పెరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిదీ. సమాజంలోని అన్ని ప్రాంతాల్లోనూ అవకాశాలు రావాలి... ప్రతిఫలాలు అందాలి. గతంలో రాయలసీమ అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొనే ప్రాంతం.. ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది. ప్రపంచంలోని నలుగురు ఐటీ- నిపుణుల్లో ఒకరు భారతీయుడైతే.. అందులో ఏపీవాళ్లే ఎక్కువ ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ లాంటి విధానాలతో సమర్థనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పట్టిసీమతో డెల్టాలో వాడే కృష్ణానీటిని పొదుపు చేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగాం. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువను వంద రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కృష్ణా నీళ్లు తీసుకెళ్లాం. గోదావరిలో వేలాది టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం. వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి. కలెక్టర్లు బ్యూరోక్రాటిక్‌గా కాకుండా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుని పాలసీలు అమలు చేయాలన్నారు. ఐదేళ్లలో 25 కలెక్టర్ల కాన్ఫరెన్సులు, 125 కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహిస్తాం. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, సిఎస్ విజయానంద్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం వైపుగా కృషి

**అమరావతి :** ఓవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలు తమపై చూపిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. కొత్తగా వచ్చిన కలెక్టర్లకు ప్రజల తరపున చంద్రబాబు అభినందనలు తెలిపారు. పాత కలెక్టర్లు కూడా తమ పనితీరును నిరూపించుకోవాలన్నారు. జిల్లా రూపు రేఖలు మార్చే అవకాశం కలెక్టర్లకు ఉంది. పాలసీ ఇవ్వడమే కాదు.. అమలు చేయడం ముఖ్యం. పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంతకుముందు హార్డ్‌వర్క్ ఉండేది. ఇప్పుడు స్మార్ట్ వర్క్ చేయాలని సూచించారు. ఎకో సిస్టమ్ తయారు చేయాలి. భారత్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి. మోదీ ప్రధాని అయ్యాక 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే సమయానికి మన దేశం అగ్రస్థానానికి చేరుకుంటుంది. నిర్దిష్టమైన ఆలోచనతో ముందుకెళ్తే ఏదైనా సాధించగలుగుతాం అన్నారు. 1991కి ముందు సంస్కరణలు రాలేదు. అప్పుడు ఆర్థిక వృద్ధి రెండు లేదా మూడు శాతం ఉండేది. దేశ వృద్ధి రేటును చూసి అప్పుడు కొందరు ఎగతాళి చేసేవారు. టెక్నాలజీపై మాట్లాడితే అవహేళన చేశారు. సంస్కరణలపై మాట్లాడితే చాలా మంది వద్దన్నారు. ఆనాడు సంస్కరణలు వద్దన్న రాజకీయ పార్టీల మనుగడే ఇప్పుడు లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన విధానంతో వికసిత్ భారత్–2047 తయారు చేసింది. మనం కూడా స్వర్ణాంధ్రప్రదేశ్–2047 రూపొందించాం.. ఇది అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి. ప్రపంచంలో తెలుగువాళ్లు అగ్రస్థానంలో ఉండాలనేదే నా ఆలోచన. సామాజిక న్యాయాన్ని పరిగణిస్తూ సమర్థతకు పెద్దపీట వేస్తున్నాం. డబుల్ ఇంజిన్ సర్కార్.. డబుల్ డిజిట్ గ్రోత్ లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రస్తుతం వృద్ధిరేటు- 10.5 శాతంగా ఉంది. 15 శాతం వృద్ధిరేటు సాధించగలగాలి. 2029 నాటికి రూ.29 లక్షల జీఎస్డీపీ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అప్పటికి రూ.4.67లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పనిచేయాలి. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పీ4 తీసుకొచ్చాం. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. ప్రభుత్వ విధానాలను సక్రమంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లదని చంద్రబాబు అన్నారు.

## యూరియా వాడకం తగ్గించండి

**అమరావతి :** ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. తగ్గించే ప్రతి కట్టకు రూ.800 నేరుగా రైతుకు అందిస్తామని చెప్పారు. రైతు నష్టపోకూడదు, ప్రజారోగ్యం బాగుండాలని పేర్కొన్నారు. కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియా ఎక్కువ వాడటం వల్ల క్యాన్సర్ వస్తుంది. దీని వాడకంపై రైతుల్లో చైతన్యం తీసుకురావాలి. ఏపీలో క్యాన్సర్ టాప్- 5 రోగాల జాబితాలో ఉంది. వాడకం ఇలాగే కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్–1కి వెళ్లిపోతాం. వచ్చే ఏడాది నుంచి ఎంతవరకు అవసరమో అంతే వినియోగించాలి. మైక్రో న్యూట్రియంట్స్ సప్లిమెంట్స్ కింద ఇవ్వాలి. యూరియా ఎక్కువ వాడితే ఎక్కువ పంట వస్తుందనుకోవడం సరికాదు. దీని అతివాడకంపై పంజాబ్‌ను కేస్ స్టడీగా చూడాలని చంద్రబాబు తెలిపారు. యూరియా వాడితే అధిక దిగుబడి వస్తుందనడం కరెక్ట్ కాదు అన్నారు. దీనికి పంజాబ్‌ను కేసు స్టడీగా తీసుకోవాలని సూచించారు. యూరియాను అవసరం మేరకే వాడాలని తెలిపారు. అయితే, రైతులు వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకాన్ని తగ్గిస్తే, ఆ మేరకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పుకొచ్చారు. కాగా, ప్రస్తుతం వాడుతున్న యూరియాను తగ్గించే ప్రతి కట్టకు రూ. 800 నేరుగా రైతులకు అందజేస్తామని వెల్లడించారు. మన రైతులు ఎక్కువ ఎరువులు వాడుతున్నారు, దాని వల్ల మిరప పంటను చైనా తిప్పి పంపించిందన్నారు. అలాగే, కొన్ని యూరప్ దేశాలు కూడా మన ఉత్పత్తులపై ధరలను తగ్గిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా పంటల్లో యూరియా వినియోగం తగ్గిస్తే మంచిదని చంద్రబాబు అన్నారు. యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఇప్పటికే, ఏపీ క్యాన్సర్‌లో టాప్ 5 స్థానంలో ఉంది.. ఇలాగే, కొనసాగితే క్యాన్సర్‌లో ప్రథమస్థానంలోకి వెళ్తామన్నారు. త్వరలోనే దానికి సంబంధించిన విధి విధానాలను ప్రకటిస్తామన్నారు. పీఎం ప్రణామ్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే సబ్సిడీని రైతులకే ఇచ్చేద్దాం.. ఇక, యూరియా కొరత లేదు.. అవసరమైతే డోర్ డెలివరీ చేద్దామన్నారు. నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. అర్బన్ నియోజకవర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలి అన్నారు. అలాగే, గోశాలల నిర్మాణం వల్ల పశు సంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోంది.. జీఎస్డీపీ వృద్ధిలో లైవ్ స్టాక్ పాత్ర కీలకం కానుంది. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## భూ ఆక్రమణలపై పూర్తి స్థాయి విచారణ

**అమరావతి :** గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణ కోసం ఓ కమిటీ–ని కూటమి ప్రభుత్వం నియమించింది. బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరం మండలాల్లోని చెరువులు, వాగులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం. ఈ మేరకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రాసిన లేఖపై స్పందించి విచారణ కమిటీని నియమించారు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ. నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై పూర్తి వివరాలు సేకరించాలని కలెక్టర్ డీకే బాలాజీ నిర్ణయం తీసుకున్నారు. ఆక్రమణలో ఉన్న భూములను విడిపించి ప్రభుత్వానికి అప్పగించాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భావిస్తున్నారు.

## కేంద్రమంత్రి పాటిల్‌తో సిపిఎం బృందం భేటీ

**న్యూఢిల్లీ :** సిపిఐ(యం) రాష్ట్ర ప్రతినిధి బృందం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్, స్టేట్ ప్రాజెక్టు కమిషనర్ ప్రవీణ్ కుమార్, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి జాయింట్ సెక్రటరీ ప్రదీప్‌లను కలిసి పోలవరం నిర్వాసితుల సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ–ని ఏర్పాటు- చేసి పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ బృందంలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ- సభ్యులు కె.లోకనాథం, పార్లమెంటు- రాజ్యసభసభ్యులు జాన్ బ్రిట్టాస్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, ఎ.ఎస్.ఆర్ జిల్లా కార్యదర్శి బొప్పెన్న కిరణ్ మరియు ఏలూరు జిల్లా కమిటీ- సభ్యులు డి.రమేష్ ఉన్నారు.

## లిక్కర్ కేసులో ఏసీబీ కోర్టులో సిట్ ఛార్జిషీట్



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ మరో కీలక అడుగు వేసింది. ఈ కేసులో మూడో అదనపు ఛార్జ్ షీట్‌ను ఏసీబీ ప్రత్యేక కోర్టులో దాఖలు చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటి వరకు మొత్తం 48 మందిని నిందితులుగా చేర్చగా.. 12 మందిని అరెస్టు చేసింది. ఇదే కేసులో నలుగురికి ఇటీవల ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. లిక్కర్ స్కామ్ లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు, బాలాజీ కుమార్ యాదవ్, నవీన్ పాత్రను తాజా ఛార్జ్ షీట్‌లో సిట్ స్పష్టంగా పేర్కొంది. ఈ స్కామ్ లో కొల్లగొట్టిన డబ్బును ఈ నలుగురి ద్వారా ఎలా మళ్లించారో ఛార్జ్ షీట్‌లో సిట్ వివరించింది. ప్రస్తుతం గుంటూరు జైల్లో బాలాజీ కుమార్ యాదవ్, నవీన్ రిమాండ్ ఖైదీలుగా ఉండగా.. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో వరుసగా ఒక్కొక్కరి పాత్రపై ఛార్జ్ షీట్‌లో సిట్ వివరించినట్లు- తెలుస్తోంది. ఈ స్కామ్ లో నిధుల మళ్లింపుపై సిట్ ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తోంది.

## పేదవాడికి వైద్య కోసం 17 మెడికల్ కాలేజీలు ప్రారంభం

**పాడేరు ఏజెన్సీలో సైతం అందుబాటులోకి 50 సీట్లు**

**చంద్రబాబు ఒక్క కాలేజీ అయినా తెచ్చారా**

**మాజీమంత్రి విడుదల రజని విమర్శలు**



**గుంటూరు :** వైఎస్సార్ సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేదవాడికి విద్య, వైద్య భద్రత కోసం 17 మెడికల్ కళాశాలల నిర్మాణం చేపట్టాం అని మాజీ మంత్రి విడదల రజని అన్నారు. పాడేరు లాంటి ఏజెన్సీ ప్రాంతంలో కూడా అనుమతులు తెచ్చి 50 సీట్లు- అందుబాటులోకి తెచ్చామని అన్నారు. మెడికల్ కాలేజీల వ్యవహారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి విడదల రజని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర చరిత్రలో ఒకేరోజు ఐదు మెడికల్ కళాశాలలు ప్రారంభించిన ఘనత మా నాయకుడు జగన్ కే దక్కుతుంది. రూ. 8500 కోట్లతో 17 మెడికల్ కళాశాలలు తెచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం.. యుద్ధ ప్రాతిపదికన కళాశాలల నిర్మాణం పూర్తి చేసి పేదలకు విద్య, వైద్యం అందుబాటు–లోకి తేవాలని చూశాం. మూడు ఫేజ్ లలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణం చేపట్టాలని రూట్ మ్యాప్ తో ముందుకు వెళ్ళాం. రూ. 500 కోట్లతో ఒక్కొక్క కళాశాల నిర్మాణం చేయాలని చూశాం. అప్పుడు టిడిపి నేతలు దీనిమీద బురదచల్లే ఆరోపణలు చేశారని ఆమె మండిపడ్డారు. కళాశాలలు అన్ని రకాల ఫైనాన్సియల్ అసిస్టెన్స్ తోనే పనులు ప్రారంభించి ముందుకు వెళ్ళాం. ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తిచేసే దిశగా అడుగులు వేశాం. కానీ నేడు కూటమి ప్రభుత్వ నాయకులు వాటికి అనుమతులు లేవని అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. పులివెందుల కళాశాలలో మాకు సీట్లు- వద్దు అని కూటమి ప్రభుత్వం ఎన్ఎంసీకి లేఖ రాసింది. వైఎస్ కుటు–ంబం మీద ఉన్న కక్షను ఆ ప్రాంత ప్రజలపై చూపించారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు పనులు జరుగుతూనే ఉన్నాయి. ఫస్ట్ ఫేజ్లో పూర్తయిన ఐదు కళాశాలల్లో తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దృష్టి సారించి పనులు చేసి ఉంటే మరో ఐదు కళాశాలల్లో 750 సీట్లు- అందుబాటు–లోకి వచ్చి ఉండేవి. థర్డ్ ఫేజ్ లో ఉన్న కళాశాలలకు సంబంధించిన మేజర్ వర్క్స్ మా హయాంలోనే పూర్తయ్యాయని వెల్లడించారు. నిర్మాణాలు జరిగిన ప్రాంతంలో కాకుండా మరోవైపుకు వెళ్లిన మంత్రులు స్విమ్మింగ్ పూల్ అంటూ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెడికల్ కళాశాలల పనులను ఆపి వేశారు. అధికారులు ప్రభుత్వ ఆదేశాలతో పనులు నిలిపి వేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. గొప్ప ఆశయంతో జగన్ ప్రారంభించిన పనులను నీరుగార్చారు. పీపీపీ అని చెప్పి ముసుగేసి వాళ్లకు సంబంధించిన వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. మెడికల్ కళాశాలలు పూర్తయితే జగన్ కు మంచి పేరు వస్తుందని కుట్రలు చేస్తున్నారు. ప్రజల్లో విపరీతమైన ఆందోళన నెలకొంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తప్పు. వైసిపి ప్రజల పక్షాన పోరాడుతుందని ఆమె అన్నారు. శాఖకు సంబంధం లేని మంత్రులు దీనిపై అపహాస్యం చేసి మాట్లాడుతున్నారు. లేనిది ఉన్నట్లు- చూపించటం అంటే గ్రాఫిక్స్... కానీ, మంత్రి ఉన్నది లేనట్లు- చూపించడం ఎంతవరకు సమంజసం అని ఆమె దుయ్యబట్టారు. స్థానిక ప్రజలను అడిగితే పనులు ఎంతవరకు జరిగాయో చెప్తారు. 14 ఏళ్లు ముఖమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ తెచ్చే ఆలోచన అయినా చేశారా..? అని ఆమె ప్రశ్నించారు. చిత్తశుద్ధి లేకుండా కాలేజీలు ప్రైవేటీకరణ చేసే కుట్రలు చేస్తున్నారు.. మీ నిర్ణయం తప్పు అని ఎంతవరకైనా పోరాడేందుకు మేం సిద్ధం అని ఆమె ప్రకటించారు. ప్రజల ఆరోగ్యాలను, విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేయాలని చూస్తున్నారు. మంత్రి సత్య కుమార్.. వైఎస్ జగన్ కు రాసిన లేఖలో వాస్తవానికి దూరంగా అనేక అంశాలు ఉన్నాయి.. మీ వల్లే మేం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని లేఖలో ప్రస్తావించారు. ప్రైవేటీ–కరణ కరెక్ట్ అని వాళ్లకు వాళ్లే ఫిక్స్ అయ్యి నిర్ణయం తీసుకున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ చేసిన మంచి ప్రజల గుండెల్లో ఉంటు–ంది. మెడికల్ కళాశాలల పీపీపీ మోడ్ ఎక్కడా సక్సెస్ కాలేదు. పలు రాష్ట్రాల్లో ఈ విధానం –ట్రై చేసి సాధ్యం కాదని వదిలేశారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తొందరపడి నిర్ణయం తీసుకుంటే మా ప్రభుత్వం వచ్చాక పీపీపీ విధానాన్ని కచ్చితంగా రద్దు చేస్తామని రజని ప్రకటించారు.

## డీఎస్సీ విజేతలకు మంత్రి రామ్మోహన్ అభినందనలు

**శ్రీకాకుళం :** ఏపీ డీఎస్సీ తుది జాబితాలో చోటు దక్కించుకున్న అభ్యర్థులందరికీ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులుగా కొత్త ప్రయాణాన్ని ఆరంభించి భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే శక్తి ఇప్పుడు మీ చేతుల్లోనే ఉందంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'ఒక బలమైన నాయకత్వం ఏం చేయగలదో, ఏం సాధించగలదో చూపేందుకు ఈ మెగా డీఎస్సీ ఒక నిదర్శనం. ఐదేళ్ల అనిశ్చితి తర్వాత కేవలం 150 రోజుల్లో మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేయడం.. చంద్రబాబు నాయుడు గారి దార్శనిక నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం చూపిన నిబద్ధతకు ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఇది కేవలం ఎంపిక మాత్రమే కాదు, ఇది ఆంధ్రప్రదేశ్ విద్యా భవిష్యత్తుకు ఒక కొత్త అధ్యాయం అని అన్నారు. ఏపీలో యువతకు అండగా నిలిచిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ఏటా డీఎస్సీ ఉంటుందనే ఆయన హామీ.. వేలాది మంది అభ్యర్థులకు కొత్త ఆశలు నింపిందన్నారు. ఈ సారి అవకాశం రాని అభ్యర్థులు నిరుత్సాహ పడకుండా మరింత కృషితో, ప్రేరణతో ముందుకు సాగాలి. మీ సమయం వస్తుంది. అవకాశాలు మళ్లీ తలుపు తడతాయని పేర్కొన్నారు.

## రాష్ట్రానికి 41,170 మెట్రిక్‌టన్నుల యూరియా

**అమరావతి :** రాష్ట్రానికి 41,170 మెట్రిక్‌టన్నుల యూరియాను కేంద్రం కేటాయించిందని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 16న యూరియా రాష్ట్రానికి చేరుకుంటు–ందని చెప్పారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపడుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రైతు సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

# ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కమ్మరి శ్రీను



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 15 :** ఇటీవల వర్షాల కారణంగా వరద నీటితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో 16వ వార్డు శ్రీ పార్థివేశ్వర దేవాలయం మరియు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారి మునిగి ప్రతి ఏడాది ప్రజా రవాణా వ్యవస్థ కు కలుగుతున్న తీవ్ర ఇబ్బందులు స్థానిక ప్రజలకు తెలిసిన విషయమే దానికి గాను సోమవారం రోజు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో లిఖిత పూ ర్వకంగా వినతి పత్రం ఇచ్చి త్వరితగతిన ఈ సమస్యకు పరిష్కారం చూపి ప్రజలకు ఉపశమనం కలిగించగలరని కోరడం జరిగిందని బిజెపి నాయకులు కమ్మరి శ్రీను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ తెలిపారు, వారి వెంట సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లి నాలా పూడికతీత, పరిశుభ్రతపై దృష్టి సారించాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్



**హైదరాబాద్, సెప్టెంబర్ 15, 2025:**మల్లేపల్లి నాలాలో పూడికతీత, పరిశుభ్రత పనులను చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.సోమవారం మెహదీపట్నం సర్కిల్ పరిధిలోని మల్లేపల్లి నాలాను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించే చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. తద్వారా భారీ వర్షాల సమయంలో నాలా సమీప ప్రాంతాల్లో నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు.అవసరమైన చోట ప్రమాదాలు జరగకుండా నాళాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ కాకుండా, నాలాలో నేరుగా ప్రవహించేలా ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలుసమన్వయంతో పనిచేయాలని ఆర్.వి. కర్ణన్ ఆదేశించారు..

# ప్రజా పాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్ల ను పరిశీలించిన డి జి పి.డాక్టర్ జితేందర్



**హైదరాబాద్ సెప్టెంబర్ 15( సమయం న్యూస్).:** పబ్లిక్ గార్డెన్ లో బుధవారం 17 వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముందస్తు పోలీస్ అధికారులు చేపట్టే రిహార్సల్స్, ఏర్పాట్లను పరిశీలించిన డిజిపి డాక్టర్ జితేందర్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, విద్యుత్ శాఖ ఎండి ముష్రఫ్ అలీ, సమాచార శాఖ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, జిల్లా కలెక్టర్ హరి చందన, ప్రోటోకాల్ జాయింట్ సెక్రెటరీ శివలింగయ్య, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు..

# ప్రజా పాలన దినోత్సవ వేడుకకు విస్తృత ఏర్పాట్లు

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్, సెప్టెంబర్ 15( సమయం న్యూస్).:** ఈ నెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతోప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై చర్చిం చారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథితో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేక ండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని అన్నారు. వేదిక, సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.

## ప్రజావాణికి 103 ఫిర్యాదులు.





**వికారాబాద్, సెప్టెంబర్,15-09(సమయం న్యూస్):** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ హార్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు.అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే మాలక్ష్యం

- రాహుల్ ప్రియాంక గాంధీ సేన స్టేట్ జనరల్ సెక్రెటరీ
- మహమ్మద్ ఫయాజ్




**ఖమ్మం ,సెప్టెంబర్ 15 : ( సమయం న్యూస్ )** దేశంలో సెక్యులర్ వ్యవస్థ కాపాడే నిజమైన కాంగ్రెస్ నాయకుడు , ప్రస్తుత ఎంపీ రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే రాహుల్ ప్రియాంక గాంధీ సేన లక్ష్యమని ఆ సేన స్టేట్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఫయాజ్ ప్రకటించారు. సమయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చినా ప్రత్యేక ఇంటర్వ్యూలో రాహుల్ ప్రియాంక గాంధీ సేన లక్ష్యాలు బి ఉద్దేశాలు గురించి వివరించారు. దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితి గురించి అందరికీ తెలిసిందేనని , ప్రపంచంలో మన దేశం ఔనత్యాన్ని ,మన దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే నాయకుడు కేవలం రాహుల్ గాంధీ మాత్రమేనని స్పష్టం చేశారు. దశాబ్దానికి పైగా నిరుద్యోగ రేటు బాగా పెరిగిందని వారందరికీ ఉద్యోగా ఉపాధి అవకాశాలు కేవలం రాహుల్ గాంధీ ద్వారానే లభిస్తాయన్నారు. గతంలో రాహుల్ గాంధీ మాతృమూర్తి సోనియాగాంధీ విదేశీయురాలనే కారణంగా ప్రధాని కాకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా అడ్డుపడిన వారంతా రాహుల్ గాంధీ భవిష్యత్ ప్రధాని కాకుండా అడ్డుకోవడానికి ఇప్పటినుండే ప్రణాళిక బద్ధ వ్యూహాన్ని రచించి , అమలు చేసే యోచన లో ఉన్నారని తెలిపారు. దేశానికి రాహుల్ గాంధీ సేవలు ఎంతో అవసరమని , గాంధీ పరివారము చేసిన త్యాగాలు కూడా అందరికీ తెలిసిందేనన్నారు. ఈ అంశంపైనే ప్రధానంగా రాహుల్ ప్రియాంక గాంధీ సేన ( కాంగ్రెస్ ) దేశ ప్రజలకు అవగాహనపరిచే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టిందన్నారు. ఇదిలా ఉంటే మనదేశంలో సంపాదనలో అత్యధిక భాగం టాక్స్ ( పన్నులు ) రూపంలో ప్రభుత్వానికి చెల్లించాల్సి రావడం మూలాన అత్యధికులు విదేశాలలో స్థిరపడటానికి మొగ్గు చూపుతున్నారన్నారు. ఇతర దేశాలలో టాక్స్ ( పన్నులు ) లకు సంబంధించి జీరో టాక్స్ ఉండటం కారణంగా ఉపాధి అవకాశాలతో పాటు ఆయా దేశంలో ఆర్థిక రంగ పరిస్థితి బలంగా ఉందన్నారు. మన దేశంలో కూడా జీరో టాక్స్ ఉంటే మంచిదన్నారు. అనేక విధాలుగా పన్నులు వసూలు చేసిన ఆ పన్నుల సొమ్మను ప్రజల మౌలిక సదుపాయాలకు ఖర్చు పెట్టక పోవడం విచారకరమన్నారు. ఈ పన్నుల డబ్బులను విద్యా వైద్యం ,ఉపాధి రంగాలకు తరలించి ప్రజలకు ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో అనేక సమస్యలు ఉత్పన్నం కాబడి ఆర్థిక మంద్య పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అర్జెంటీనా దేశ పరిస్థితులను ఒకసారి గుర్తు చేసుకుంటే ప్రమాదం గురించి అర్థమవుతుందన్నారు. రేషన్ కార్డు ,ఆధార్ కార్డు ,పాన్ కార్డు ..... వంటి అనేక కార్డుల స్థానంలో .... వన్ నేషన్ అంటున్న తరహాలో వన్ కార్డు ను ప్రవేశపెట్టాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 33 జిల్లాలలో తమ రాహుల్ ప్రియాంక గాంధీ సేన విస్తరించుకుని ఉందని , ఈనెల 21 నుండి ఢిల్లీ వరకు యాత్ర తలపెట్టాలని నిర్ణయించామన్నారు. ఆ యాత్ర తుది రూపకల్పన పనిలో ఉన్నామని , త్వరలో అన్ని వివరాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు.

# అంతర్ పంటల సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం సెప్టెంబర్15( సమయం న్యూస్).:** అంతర పంటల సాగుతో రైతులు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.సోమవారం ములకలపల్లి మండలం మూక మామిడి పంచాయతీ పరిధిలోని గుట్టగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం (MGNREGS) కింద చేపట్టిన వెదురు సాగును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులు కనితి భద్రయ్య, కనితి రాధా, కనితి పొట్టమ్మల పొలాల్లో స్వయంగా వెదురు మొక్కలు నాటి, గ్రామీణ వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలను సృష్టించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. అనంతరం మొగరాల గొప్ప గ్రామంలో రైతు కీసర సుజాత వెదురు సాగును మొక్కను నాటి ప్రారంభించారు .అనంతరం కుంద్రు వెంకటమ్మ ఎకరం పొలంలో సాగు చేస్తున్న మునగ తోటను, గడ్డం వారి గుంపు గ్రామంలో రైతు కొమ్ము బుచ్చన్న సాగు చేస్తున్న రెండెకరాల మునగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ , "ప్రతి రైతు సంప్రదాయ పంటలతో పాటు కొత్త పంటలను ప్రయత్నించాలి. అంతర్ పంటల సాగు ద్వారా తక్కువ భూమిలోనూ అధిక ఆదాయం పొందవచ్చు. ఆయిల్ పామ్ తోటల్లో మునగ, బెండలను వేసుకుంటే అదనపు ఆదాయం వస్తుంది. వెదురు సాగులో పెసలు, బొబ్బర్లు, మినుములు, రాగి వంటి పంటలు వేసుకుంటే కుటుంబ ఆదాయం మరింతగా పెరుగుతుంది అని అన్నారు. రైతు వేసే ప్రతి పంట కేవలం మీ కుటుంబానికే కాదు, గ్రామ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుంది. కొత్త పంటలపై నమ్మకం పెట్టుకుని సాగు చేస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయి. వెదురు సాగుకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మీరు పండించే వెదురును బెండలంపాడు బ్యాంబు క్లస్టర్ ద్వారా తయారీ ఉత్పత్తులకు వినియోగించి సులభంగా మార్కెటింగ్ చేయవచ్చు. దీని ద్వారా మీరు స్థిరమైన ఆదాయం పొందడమే కాకుండా గ్రామంలోనే ఉపాధి అవకాశాలు కూడా సృష్టించవచ్చు అని అన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ మూక మామిడి గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏటీఎం వెంకయ్య, ఏపీవో హుస్సేన్, ఎల్ డి ఎం సమ్మక్క మరియు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నామమాత్రంగా అంగన్వాడి కేంద్రాలు.

- కూర్చోబెట్టి జీతాలు ఇస్తున్న ప్రభుత్వం
- నిద్రా వస్థలో అంగన్వాడి బాల బాలికలు



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 15 సమయం న్యూస్ .:** గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ స్థాయి వరకు నామ్ కే వాస్తే అన్న చందంగా అంగన్వాడీ కేంద్రాలు నడుపుతున్న అంగన్వాడి బోధకులకు రాష్ట్ర ప్రభుత్వం కూర్చోబెట్టి వేతనాలు ఇచ్చినట్లు ఉందని బాల బాలికల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు, తమ పిల్లలకు కనీసం ఓనమాలు కూడా నేర్పించ లేకపోవడంతో బాలబాలికల పరిస్థితి ఏమవుతుందోనని ఆందోళనకు గురవుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వం బాలబాలికలకు వివిధ రకాల పోషక పదార్థాలు, గుడ్లు,పాలు, బిస్కెట్లు, అరటి పండ్లు, పుట్నాల పట్టీలు, సరఫరా చేస్తున్నా అవి మాయమైతున్నట్లు సమాచారం, ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడీ కేంద్రాలను నేటి వరకు పర్యవేక్షణ చేయలేకపోవడంతో ఆడింతే ఆట పాడిందే పాటగా వ్యవహారం నడుస్తుందని వాపోతున్నారు, ఈ వ్యవస్థను రాష్ట్రప్రభుత్వం తొలగించివేసి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించే మార్గం చూపించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు, ఒక్కొక్క అంగన్వాడీ కేంద్రంలో ముగ్గురు నలుగురు బాలబాలికలు వస్తుండడంతో వారికి కనీసం విద్యాబోధన ఎలా నేర్చుకోవాలి అనే విషయం కూడా తెలియడం లేదని ఆరోపణలు వస్తున్నాయి, ఇప్పటికైనా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో పాటు ఐసిడిఎస్ అధికారులు పర్యవేక్షణ జరిపించాల్సిన అవసరం చాలా ఉంది

# జూబ్లీహిల్స్‌పై కాంగ్రెస్‌లో చర్చ.

## అసదుద్దీన్ సూచనలే ప్రామాణికంగా అభ్యర్థి ఖరారు!

### ● బలమైన అభ్యర్థిని ఖరారు చేస్తున్న సీఎం రేవంత్..





**హైదరాబాద్ సెప్టెంబర్ 15 సమయం న్యూస్ కే,బి,రాజు,** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దాదాపు ఖరారైనట్టు విశ్వాసనీయ సమాచారం. మొదటి నుంచీ ఊహించినట్టుగా ఎంఐఎం ఆశీస్సులు పుష్కలంగా ఉన్న చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ కుమార్ యాదవ్ వైపే సీఎం రేవంత్‌రెడ్డి మొగ్గుచూపినట్టు తెలిసింది. ఇక్కడి నుంచి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన పార్టీ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్, బొంతు రామ్మోహన్‌కు మొండిచెయ్యి చూపినట్టు అత్యంత విశ్వసనీయ సమాచారం. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్ల తర్వాత యాదవ సామాజికవర్గం ఓట్లే ఎక్కువ ఉండటం, ముస్లిం మైనార్టీయేతర అభ్యర్థిని నిలబెడితేనే తమ పార్టీ మద్దతు కాంగ్రెస్‌కు ఉంటుందని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన సూచనలకు అనుగుణంగానే కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో శనివారం సాయంత్రం కీలక సమావేశం జరిగింది. ఈ భేటీకి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఇన్‌చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, గడ్డం వివేక్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధి కార్పొరేటర్లు హాజరయ్యారు. అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ నేతలు కసరత్తు చేసి పార్టీ తరపున టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేయించిన రహస్య సర్వేను సీఎం, మంత్రుల ముందు పెట్టినట్టు తెలిసింది.

**చక్రం తిప్పిన మజ్లిస్..జూబ్లీహిల్స్**

నియోజకవర్గంలో సుమారు 70 వేల మంది మైనార్టీ ఓటర్లున్నారు. ఆ తర్వాత యాదవ సామాజికవర్గ ఓటర్లే ఎకువ సంఖ్యలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం సహకారం కోరింది. అయితే మైనార్టీ లీడర్‌కు కాకుండా ఇతరులెవరికి టికెట్ ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని, కాంగ్రెస్‌కు మద్దతిస్తామని , తమ పార్టీ అభ్యర్థిని బరిలో దించబోమని ఎంపీ అసదు-ద్దీన్ ప్రకటించారు. ఆయన ప్రకటనకు అనుగుణంగానే కాంగ్రెస్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. సీక్రెట్ సర్వేలు చేయించిన టీపీసీసీ, ఆశావాహుల లిస్టును వడగట్టి సీఎం రేవంత్‌రెడ్డి ముందు పెట్టినట్టు తెలిసింది. చిన్నశ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ యాదవ్, అంజన్‌కుమార్ యాదవ్, అనిల్ కుమార్ యాదవ్, బొంతు రామ్మోహన్ తదితరుల పేర్లతో ఫైనల్ లిస్టు తయారు చేసి సమర్పించగా అంతిమంగా నవీన్‌కుమార్ యాదవ్ వైపే రేవంత్‌రెడ్డి మొగ్గు చూపినట్టు తెలిసింది.

**ముగ్గురు మంత్రులకు సూచనలు...**

ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ బాధ్యతలను ముగ్గురు మంత్రులకు అప్పగించింది. నియోజకవర్గాన్ని మూడు భాగాలుగా విభజించింది. ఒకో మంత్రికి రెండు డివిజన్ల చొప్పున కేటాయించింది. మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, తుమ్మల నాగేశ్వర్‌రావు, గడ్డం వివేక్‌కు బాధ్యతలు అప్పగించింది. ప్రతి మంత్రికి ఆరుగురు కార్పొరేటర్ల చొప్పున మొత్తం 18 మందిని సహాయకులుగా పెట్టింది. డివిజన్ల వారీగా మంత్రులు తెచ్చిన సమాచారంపై సమావేశంలో ప్రాథమికంగా చర్చ జరిగినట్టు తెలిసింది. డబ్బుకు వెనుకాడకుండా గల్లీ స్థాయి నేతలను పార్టీలోకి లాగాలని వారికి రేవంత్‌రెడ్డి సూచించినట్టు తెలిసింది.

# "స్వచ్ఛత ఉత్సవ్" కార్యక్రమాల విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య**




**సంగారెడ్డి సెప్టెంబర్15( సమయం న్యూస్).:** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమాలు.

గ్రామాలలో, పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించడం పారిశుద్ధ సమస్య పరిష్కరించడమే స్వచ్ఛత ఉత్సవ్. స్వచ్ఛత హి సేవ 2025బిస్వచ్ఛత ఉత్సవ్ గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలోని స్వచ్ఛత ఈ సేవ 20 25 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛత ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛత హి సేవ 2025బిస్వచ్ఛత ఉత్సవ్ గోడ పత్రికను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ం- స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణాలలో ప్రజలకు పారిశుధ్యం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం వ్యర్థాల తొలగింపు స్వచ్ఛ శ్రామికుల సంక్షేమం పర్యావరణ హితమైన పండుగల ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన గ్రామాలు, పరిశుభ్రమైన భారత్ అనే సంకల్పం నెరవేర్చడం లక్ష్యంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా రూపొందించిన కార్యక్రమాలు ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటగా స్వచ్ఛత లక్ష యూనిట్లు మ్యాపింగ్ కార్యక్రమం చేపట్టాలని ఇందులో జిల్లాలో పెద్ద మొత్తంలో పేర్కొన్న వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి ఎస్ హెచ్ ఎస్ 2025 పోర్టల్ లో భౌగోళిక స్థానం గుర్తించడం ఫోటోలు ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయడం గుర్తించిన ప్రదేశాలలో శాశ్వతంగా శుభ్రంగా ఉపయోగకరంగా మార్చేలా ఏర్పాటు చేయడం చేపట్టాలన్నారు. ఈ ఏడాది స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కార్యకలాపాలు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.. స్వచ్ఛత లక్ష్య యూనిట్ల (CTUs) మ్యాపింగ్ - జిల్లాలో పెద్ద మొత్తంలో పేరుకుపోయిన వ్యర్థాల ప్రదేశాలను గుర్తించి, SHS 2025 పోర్టల్‌లో భౌగోళిక స్థానం, ముందుమీది-తరువాతి ఫోటోలు, ప్రగతి నివేదికలను అప్లోడ్ చేయాలి. ఈ ప్రదేశా లను శాశ్వతంగా శుభ్రంగా, ఉపయోగకరంగా మార్చాలి. పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలు హెల్త్ సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పర్యాటక ప్రాంతాలు ప్రార్థన మందిరాలు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం. స్వచ్ఛ శ్రామికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతోపాటు వారికి పిపిఏ కిట్లను పంపిణీ చేయడం వారికి సంబంధిత ప్రభుత్వ పథకాల లింకేజీలు అందించడం నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులతో పర్యావరణహిత పండుగలు జరిపేలా ప్రజలకు అవగాహన కల్పించడం, నదీ తీర ప్రాంతాల , చెరువు తీర ప్రాంతాలు శుభ్రత, స్వచ్ఛ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం, గ్రామాలలో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించడం, ఇంటింటి ప్రచారం నిర్వహించడం, స్వచ్ఛత ర్యాలీలు నిర్వహించడం, సైకిల్ యాత్రలు, స్వచ్ఛత ప్రమాణస్వీకారం, విద్యార్థుల కోసం చిత్రలేఖనం ,వ్యాసరచన, నాటక పోటీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీన ప్రచారం ప్రారంభించడంతో గ్రామాలలో పెద్ద ఎత్తున శుభ్రత కార్యక్రమాలు ప్రారంభించడం చేయాలన్నారు. సెప్టెంబర్ 25వ తేదీన ఒకరోజు ఒక గంట శ్రమదానం ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించి ఈ డ్రైవ్ లో స్వచ్ఛ శ్రామికులను సన్మానించే కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లాలో ఈ స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేస్తే అందుకోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . జిల్లాలో ఈ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారు. ఇంటింటి ప్రచారం, డిజిటల్ % సోషల్ మీడియా ప్రచారం, స్థానిక భాషల్లో లోగోలు, బ్యానర్లు, క్రియేటివ్స్ వినియోగం జరుగుతుంది. స్వచ్ఛత హీ సేవా 2025 , స్వచ్ఛతోస్తవ వంటి హాష్‌ట్యాగ్‌లు సోషల్ మీడియాలో ఉపయోగిస్తారు. సంస్కృతిక సారధి కళాకారుల ద్వారా గ్రామస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండలాలలో గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాల వివరాలు ఏ రోజుకు ఆ రోజు తప్పనిసరిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సాయంత్రం 5 గంటల లోపు నివేదికలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ,చంద్రశేఖర్ ,మాధురి ,నారాయ-ణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , డి ఆర్ ఓ పద్మజారాణి , జిల్లా గ్రామీణభివృద్ధి అధికారులు ,పంచాయత్ రాజ్ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నార

# సాలురా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ దినోత్సవం



**బోధన్. సెప్టెంబర్15. సమయం న్యూస్ :** ఈరోజు సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి రాజీవ్ మంజూష అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో మండలంలో ని ఎనిమిది మంది ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. పి ఎల్ ఎం మేడాలో ప్రతిభా కనబర్చిన ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలు అందించడం జరిగింది .మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవ లు ఎ ఎనలేని వని తల్లిదండ్రుల తరువాత విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని కొనియాడారు. అట్లాగే మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి రాజీ మంజూష మాట్లా డుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోని రూపు దిద్దుకుంటుందని తెలియ జేశారు కాబట్టి విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దాలని చెప్పడం జరిగింది కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సాయిలు. లక్ష్మణ్ ,కృష్ణారెడ్డి, అరుణ్, విఠల్ కాంబ్లే... వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 123 ఫిర్యాదులు

● ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 15 ( సమయం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు

ఈ సమావేశం లో జడ్.పి.సి. ఈ ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి. ఓ నర్సింహులు, ఆర్.డి.ఓ నవీన్,అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణులకు గుడ్ న్యూస్..

● రెండు, మూడు రోజుల్లో పదవుల జాతర

● ప్రజల సమస్యలను తెలుసుకునే వ్యక్తులకే ప్రాధాన్యత.



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 15 సమయం న్యూస్. :** తెలంగాణ కాంగ్రెస్ నేతలకు గుడ్ న్యూస్. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న డీసీసీ కమిటీల నియామకంపై కసరత్తు తుది దశకు చేరుకుంది. మరో రెండు మూడు రోజుల్లో జిల్లా కాంగ్రెస్ కమిటీలపై అధికారిక ప్రకటన రానున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఉమ్మడి జిల్లాల ఇన్ చార్జీలు, డీసీసీ అధ్యక్షులతో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వన్ టు వన్ చర్చిస్తున్నారు. ఇప్పటికే జిల్లా కమిటీల విషయంలో పార్టీ నియమించిన ఉమ్డి జిల్లా ఇంచార్జీలు, పార్లమెంట్ ఇంచార్జీలు, అసెంబ్లీ ఇంచార్జీలతో పీసీసీ చీఫ్ సమావేశాలు నిర్వహించారు. నాయకులందరీ ఆమోదంతో ఏఐసీసీ సూచన మేరకు జిల్లా కమిటీలను కూర్పు చేస్తున్నారు. కమిటీల విషయంలో బేదాభిప్రాయాలు రాకుండా మరోసారి ఫైనల్ గా కమిటీల ఎంపికపై మహేశ్ కుమార్ గౌడ్ చర్చిస్తున్నారు. ఈ చర్చల అనంతరం రెండు, మూడు రోజులలో పూర్తిస్థాయి డీసీసీ కమిటీల ప్రకటించేలా కసరత్తు జరుగుతోంది. పది రోజుల క్రితం మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్ పారదర్శకంగా డీసీసీ అధ్యక్షుల ఎంపిక ఉండబోతున్నదని, త్వరలో గ్రామ, మండల, జిల్లా కమిటీలన్నీ పూర్తి చేస్తామని చెప్పారు

# ఖమ్మంలో 17న మెగా రక్తదాన శిబిరం

● బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, సెప్టెంబర్15:( సమయం న్యూస్ ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలో ఈనెల 17వ తేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేయోభిలాషులు, యువత, కార్యకర్తలతో కలిసి రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి ప్రజలందరూ ముందుకు వచ్చి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు.

# టీజీఎస్ఆర్టీసీలో యాత్ర దానం

**బోధన్. సెప్టెంబరు 15. (సమయం న్యూస్ ) :** ఈ రోజు బోధన్ డిపోలో డిపో మేనేజర్ పత్రికా సమావేశంలో టి జి ఎస్ ఆర్ టి సి ఎండి వీసీ సజ్జనర్ ఆదేశాల మేరకు ఆర్టీసీ యందు యాత్ర దానం (మానవ సంబంధాల వారధి ) పేరుతో ఒక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినారు. ఇట్టి సందర్భంగా బోధన్ డిపో నుండి నిరాశ్రయులైన వృద్ధులకు, దివ్యాంగులకు, విద్యార్థులకు మరియు ఇతర ప్రయాణికులను పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు యాత్ర దానంలో భాగంగా తీసుకెళ్లేందుకు డిపో మేనేజర్ గారు కార్యచరణ రూపొందించారు. కాబట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని బోధన్ డిపో మేనేజర్ గారు కోరుతున్నారు. సమాజంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు ఎన్ఆర్ఐలు , కార్పొరేట్ సంస్థలు, ఎన్జీవోలు, లయన్స్ క్లబ్ సంఘాలు రకరకాల దానాలు చేస్తూ ప్రజలకు సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా యాత్ర దానంతో విహారయాత్రలకు, వైజ్ఞానిక యాత్రలకు , పర్యాటక యాత్రలు , పుణ్యక్షేత్రాలు చూడలేని వారికి అందించాలని బోధన్ డిపో మేనేజర్ గారు కోరారు. సామాజిక సేవలో ఉన్న వ్యక్తులు, ఎన్నారైలు, డబ్బులు ఉన్న ఎవరైనా పుట్టినరోజు , వివాహ శుభకార్యం పురస్కరించుకొని యాత్ర దానం అందిస్తే ఆర్టీసీ ఈ నిధులతో యాత్ర దానం చేపట్టనుంది. యాత్ర దానం గిఫ్ట్ ఎ బస్ ట్రావెల్ పథకం ద్వారా నిరుపేదలు , అనాథలు, వృద్ధులు, వికలాంగులు వంటి వర్గాలకు సాంఘిక ప్రయోజనం కలిగే విధంగా ఆర్టీసీ సంస్థ ప్రయత్నాలు చేస్తుంది. యాత్ర దానంపై బోధన్ డిపో పరిధిలో 9959226001, 7382843670 నెంబర్లకు సంప్రదించవలసినదిగా బోధన్ డిపో మేనేజర్ విశ్వనాధ్ కోరారు.

# కొడంగల్ అభివృద్ధికి ఎంఐఎం పార్టీ వ్యతిరేకం కాదు

**-కొడంగల్ నియోజకవర్గ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎస్. బి. గుల్షన్**



**కొడంగల్, సెప్టెంబర్,15-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ అభివృద్ధికి ఎంఐఎం పార్టీ వ్యతిరేకం కాదని ఎంఐఎం పార్టీ కొడంగల్ తాలూకా అధ్యక్షుడు ఎస్బీ. గుల్షన్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ లో జరుగుతున్న రోడ్డు విస్తరణలో ఇళ్లు, దుకాణ సముదాయాలు కోల్పోతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ముందు చిరు వ్యాపారుల డబ్బాలు తొలగించడంతో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుతో ఆదుకోవాలని, ఇళ్లు, దుకాణ సముదాయాలు కోల్పోతున్న వారికి పరిహారం అందించేందుకు ప్రభుత్వం హామీ ఇవ్వాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో బస్టాండ్లో చిరువ్యాపారుల డబ్బాలు వేయిస్తామన్నారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం, సెప్టెంబర్ 15:( సమయం న్యూస్ )**:ఓపెన్ స్కూల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్షించారు. సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు జరిగే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు సరఫరా, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాన్నారు.ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ లో 287 మంది అభ్యర్థులకు ఓపెన్ ఎస్.ఎస్.సి. పరీక్షలు, రిక్కాబజార్ లోని జి.హెచ్.ఎస్. నందు 254 మంది అభ్యర్థులకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించచడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్. సెక్షన్ పెట్టాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలని, ఏఎన్ఎంలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నడిచేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి కె. రవిబాబు, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి మంగపతి రావు, పోలీస్, మునిసిపల్, పోస్టల్, విద్యుత్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి

● సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 15**: రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకువచ్చిన ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల నిర్వహించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ ను బ్రతికించాలని అంగన్వాడి పొట్ట కొట్టే విధానాలు మానుకోవాలని అన్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యా పేరుతో ఐదు సంవత్సరాలలో పిల్లలను విద్యాశాఖ అప్పగించడం ద్వారా అంగన్వాడీ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని అన్నారు అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ కనీస వేతన 18వేల రూపాయలు ఈ ఎస్ ఐ పి ఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ జీవో నెంబర్ 8 సవరణ చేసి ఖాళీ పోస్టుల భర్తీ చేయాలని, 24 రోజుల సమయం వేతనం ఇవ్వాలని అన్నారు మూడు నెలల పిఆర్సి, మినీ సెంటర్లకు 11 నెల ఏరియల్సు ఇవ్వాలని డిమాండ్ చేశారు సీనియార్టీ పట్టి ఇంక్రిమెంట్ అమలు చేయాలని, ఐసిడిఎస్ మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 25న జరుగు చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, యూనియన్ నాయకులు అంజలి నాగరాణి స్వాతి దివ్య పద్మ మీరాబాయి వినోద సువర్ణ నాగరాణి ఉమాదేవి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 19న టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహణ.

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, సెప్టెంబర్ -15:( సమయం న్యూస్,)**: జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 19న శుక్రవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడల్ అనలిస్ట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు 2022 నుంచి 2025 వరకు సంవత్సరాలలో డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 19 రోజున సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళా లో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో తెలిపారు.

# కార్మిక నాయకుడు ఎల్లయ్య దశదిన కార్యక్రమం



**పటాన్ చెరు, సెప్టెంబర్ 15,(సమయం న్యూస్)** :అమీన్పూర్ మున్సిపాలిటీకి చెందిన కిష్టారెడ్డి పేటలో తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమకారుడు, బిహెచ్ఇఎల్ ఐఎన్టీ యూసీ కార్మిక సంఘం నాయకుడు ఎల్లయ్య దశదిన కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు, పటాన్చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోల్కూరి నర్సింహారెడ్డి పాల్గొని ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం గొప్ప ఉద్యమకారుని, అద్భుతమైన కార్మిక నాయకున్ని కోల్పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బిహెచ్ఇఎల్ పరిశ్రమలో తొమ్మిది సార్లు కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఎన్నికై, కార్మికుల కోసం అనేక వేతన ఒప్పందాలు సాధించిన ఘనత జి. ఎల్లయ్య దేనని ఆయన గుర్తుచేశారు.కార్మిక హక్కుల సాధనలో, తెలంగాణ ఉద్యమంలో ఎల్లయ్య కృషి మరువలేనిదని నర్సింహారెడ్డి అన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కార్మిక సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.

# మహిళలు, పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవలకై. స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్




**మెదక్ సెప్టెంబర్ 15( సమయం న్యూస్). :** జిల్లాలో 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేయాలని అధికారులనుక జిల్లా లెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారుమెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా మహిళలు, పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుందని.. ఇందులో భాగంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి...వీటి ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన ముఖ్యమైన సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు.స్వస్త్ నారిలో భాగంగా, సశక్త్ పరివార్ అభియాన్ శిబిరాలు జిల్లా అంతటా నిర్వహించడం జరుగుతుందని..ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రధాన ఆరోగ్య కేంద్రాలలో మహిళలు, పిల్లల నిర్దిష్ట అవసరాలపై దృష్టి సారించి, అన్ని అంగన్వాడీలలో పోషణ్ మాహ్ వేడుకలతో పాటు ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తాయని కలెక్టర్ తెలిపారు

స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ కీలక అంశాలు %ౘ% కార్యకలాపాలు

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (AAM\T)

PHC%\T, CHCలు, జిల్లా ఆసుపత్రులు, వైద్య కళాశాలలు ప్రైవేట్ రంగ ఆసుపత్రులు/క్లినిక్ల లో మహిళల కోసం ఆరోగ్య శిబిరాల ఏర్పాటు

అందించే సేవలు ..స్క్రీనింగ్: అధిక రక్తపోటు, మధుమేహం, రక్తహీనత, TB, నోటి/రొమ్ము/గర్భాశయ క్యాన్సర్

సికిల్ సెల్ % తలసేమియా స్క్రీనింగ్ (ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో) స్పెషలిస్ట్ సేవలు: గైనే, కన్ను, ENT, చర్మం, మానసిక ఆరోగ్యం, దంతవైద్యం

తల్లి మరియు పిల్లల సంరక్షణ:

ANC తనిఖీలుపిల్లలకు రోగనిరోధకతMCP కార్డుల పంపిణీ అవగాహన % ప్రవర్తన మార్పు సెషన్లు

ఋతు పరిశుభ్రత

కౌమారదశ % తల్లి పోషణ

వంట నూనె వినియోగం తగ్గింపు (10%)

వెల్నెస్ % న్యూట్రిషన్ కౌన్సెలింగ్

కమ్యూనిటీ స్థాయిలో IEC/BCC కార్యకలాపాలు

నిక్షయ్ మిత్ర నమోదు డ్రైవ్

TB రోగులను దత్తత తీసుకోవడాన్ని ప్రోత్సహించడం

"నిక్షయ్ మిత్రాస్"లో నమోదు కోసం నా భారత్ వాలంటీర్లను సమీకరించడం

మెగా రక్తదాన కార్యక్రమం

NVBDD: 1 అక్టోబర్ రక్తదానం

లక్ష్యం: దేశవ్యాప్తంగా 1 లక్ష యూనిట్ల రక్తం సేకరణ

ప్రైవేట్ రంగం భాగస్వామ్యం ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్లు, ల్యాబ్లను భాగస్వామ్యం పోషన్ మాహ్తో కన్వర్జెన్స్ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని అన్ని అంగన్వాడీలలో WCD నేతృత్వంలోని పోషకాహార ప్రయత్నాలతో సమకాలీకరించడం

తల్లులు, పిల్లలు, యుక్తవయస్కుల పోషకాహారాన్ని సంయుక్తంగా పరిష్కరించడం ఈ మెగా హెల్త్ క్యాంపులను ఉపయోగించుకొని వైద్య సేవలు ఉచితంగా పొంది ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు. విజిలెన్స్ రిపోర్ట్తో కొత్త మలుపు.

● కార్పొరేట్ కళాశాలపై సీఎం నిఘా

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 15 సమయం న్యూస్.**: తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకం సంబంధిత బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్ టాపిక్గా మారింది. రాష్ట్రంలోని సుమారు 780 ప్రైవేట్ ప్రొఫెషనల్ కాలేజీలు రూ.8,000 కోట్ల బకాయిల కారణంగా సెప్టెంబర్ 15 నుంచి అనిర్దిష్టకాలం సమ్మెలో దిగుతామని హెచ్చరించాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు కలిసి కీలక చర్చలు నిర్వహించారు. ఈ సమావేశంలో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావు సహా అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ చర్చలు దాదాపు నాలుగు గంటల పాటు జరిగాయి.

ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్ను మరోసారి పరిశీలించాలని నిర్ణయించారు. ఈ రిపోర్ట్లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించకుండా పథకాన్ని లాభాల కోసం దుర్వినియోగం చేసుకున్నట్లు తేలినట్లు తెలుస్తోంది. ఈ



రిపోర్ట్ పరిశీలన తర్వాత మాత్రమే బకాయిల చెల్లింపు గురించి చివరి నిర్ణయం తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఇది కాలేజీల సమ్మెను ఆపడానికి విద్యార్థుల భవిష్యత్తును కాపాడటానికి కీలకమని చర్చల్లో నిర్ణయించారు.ఈ సమస్య వల్ల రాష్ట్రంలోని లక్షలాది విద్యార్థులు, ముఖ్యంగా బలహీన వర్గాలకు చెందినవారు ఇబ్బంది పడుతున్నారు. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ (ఫాథీ) నాయకులు సెప్టెంబర్ 21 నాటికి రూ. 1,800 కోట్లు విడుదల చేయాలని డెడ్లైన్గా పేర్కొన్నారు. అదే సమయంలో, 2025-26 అకడమిక్ ఇయర్ నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 30కల్లా ఫీజు చెల్లింపులు పూర్తి చేయాలని కొత్త వ్యవస్థను ప్రవేశపెట్టాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు ఈ అంశంపై ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, రూ. 8,000 కోట్ల బకాయిలు చెల్లించకపోతే కార్యకర్తలతో పాటు విద్యార్థులు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ చర్చల తర్వాత, ప్రభుత్వం కాలేజీలతో మరో సమావేశం పెట్టి సమస్యను స్నేహపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ సలహాదారు వెం. నరేందర్ రెడ్డి ఫాథీ ప్రతినిధులతో సమావేశమై, సమ్మెను ఉపసంహరించుకోమని కోరారు. ఈ అంశం పరిష్కారమైతే, తెలంగాణలో ఉన్నత విద్యా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా బలమైన విధానాలు రూపొందించాలని ప్రభుత్వం పరిగణించాలని వారు సూచించారు.

# ఇండోర్ లో ట్రాన్స్ఫర్ స్టేషన్ ఐసిసిసి కేంద్రాల సందర్శన

● క్షేత్ర స్థాయి లో సందర్శించిన మేయర్ కార్పొరేటర్లు అధికారులు



**వరంగల్ సెప్టెంబర్15(సమయం న్యూస్).**: స్టడీ టూర్ లో భాగం గా ఆదివారం మధ్యప్రదేశ్ లోని ఇండోర్ చేరుకున్న నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తో పాటు కార్పొరేటర్లు అధికారుల బృందం సోమవారం అక్కడ ఏర్పాటు చేసి విజయవంతం గా నిర్వహిస్తున్న ట్రాన్స్ఫర్ స్టేషన్ తో పాటు ఐసిసిసి కేంద్రాలను క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఇందులో భాగం గా ట్రాన్స్ఫర్ స్టేషన్ తో పాటు ఐసిసిసి కేంద్రాన్ని సందర్శించారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ సందర్శనలో భాగంగా ఆరు రకాల చెత్తను సేకరించే విధానాలను పరిశీలించారు, డ్రై వేస్ట్ ఛాంబర్ వెట్ వేస్ట్ చాంబర్ ప్లాస్టిక్ వేస్ట్ ఛాంబర్ హజార్డస్ వేస్ట్ సానిటరీ వేస్ట్ ఈ- వేస్ట్ ఛాంబర్ లో వేరు వేరు గా అక్కడ ఉన్న సిబ్బందికి అందజేయడం తో పాటు అట్టి వాహనాలు ట్రాన్స్ఫర్ స్టేషన్లో ఉన్న సర్వీసింగ్ సెంటర్ వద్ద శుభ్రం చేసుకుని వెళుతున్నాయి.ఐసిసిసి సెంటర్ లో అన్ని రకాల సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వాహనాల జీపిఎస్ ట్రాకింగ్ సిస్టం ను పరిశీలించి ప్రతి చెత్త ఆటో వాహనానికి వారికి నిర్దేశించిన ప్రాంతం నుండి అన్ని గృహాల నుండి ఎంత శాతం చెత్త సేకరించింది అనే సమాచారము( డేటా) ను సేకరించి విధానాన్ని సిబ్బంది వివరించారు.అనంతరం 311 అనే ఆప్ ద్వారా వివిధ రకాల సేవలను అందించడం తో పాటు గ్రీవెన్స్ ను తెలియజేయడం తో పాటు అట్టి గ్రీవెన్స్ ను మేయర్ కు కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్ కు అనుసంధానం చేయడమే కాకుండా మేయర్ కు కూడా గ్రీవెన్స్ వివరించే విధంగా యాప్ ను రూపొందించడం జరిగింది ఇందులో ప్రత్యేకంగా సిటిజన్ ఫీడ్ బ్యాక్ తెలిపే విధం గా ఏర్పాటు ఉందని ఏదైనా గ్రీవెన్స్ వచ్చినప్పుడు సంబంధిత అధికారి దాన్ని పరిష్కరించారో లేదో తెలియజేయడంతో పాటు సిటిజన్ యొక్క అభిప్రాయాన్ని తెలియజేసే విధంగా పొందుపరిచారు అంతేకాకుండా వివిధ రకాల సేవలను ఈ యాప్ లో నమోదు చేసి అందుబాటు ఉంచారు. ఈ పరిశీలనలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, సి ఏం హెచ్ ఓ, డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి ఎస్ ఈ సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డులు లూటీ చేస్తే రేవంత్ రెడ్డి ని గద్దె దించుతాం



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 15:** సోమవారం రోజున టి వై ఆర్ ఫౌండేషన్ లో నిర్వహించిన భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు నర్ర బిక్షపతి అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న హాజరై మాట్లాడుతూ గత వెల్ఫేర్ బోర్డు నుంచి సుందరీకరణ పేరుమీద వందలాది కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసిన సంగతి మనందరికీ తెలిసిందే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వెల్ఫేర్ బోర్డులో ఉన్న డబ్బులు ప్రైవేట్ పరం చేసి కార్మికులకు తీవ్ర నష్టం చేస్తూ ఉన్నారు. వందలాది కోట్ల రూపాయలు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు దారదత్తం చేస్తున్నారని ఈ పద్ధతి మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు వస్తాయని కామల్ల ఐలన్న అన్నారు.

జిల్లా కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగింది. జిల్లా సంఘం బలోపేతం గురించి మండల కమిటీ బలోపేతం గురించి కార్మికుల ఐక్యత గురించి వెల్ఫేర్ బోర్డులు ప్రైవేటుపరం చేస్తే మరో ఉద్యమం తప్పదని ఈ సందర్భంగా కామల్ల ఐలన్న హెచ్చరించారు. అనంతరం జిల్లా కమిటీ గజ్వేల్ ఎల్ వో ఆఫీస్ కి వెళ్లి కార్మికుల సమస్యలన్నీ వివరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోట లక్ష్మణ్,కోశాధికారి అంకిరెడ్డిపల్లి నరసింహులు,ఉపాధ్యక్షులు చంద్రం, కార్యదర్శులు లక్ష్మణాచారి, రెడ్డిమైన సత్తయ్య,ప్రచార కార్యదర్శి కొమ్ము శివరాజు, జిన్నాభాషయ్య, కార్యవర్గ సభ్యులు గడ్డం రాజు, నర్సింలు, స్వామి, ప్రభాకర్,శేఖరు, జాంగిర్, మధు,శంకర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# గ్రేటర్ పరిధిలో ప్రభుత్వ భూముల కబ్జాలు.!

- కుంటలు, చెరువులు మాయం...
- దొరికినోడికి దోచుకున్నంత లాభం...



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 15 సమయం న్యూస్.:** తెలంగాణలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించేందుకు సర్కారు చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా విలువైన గవర్నమెంట్ ల్యాండ్స్‌ను సర్వే చేసి జియో ట్యాగ్ చేయాలని..వాటి చుట్టూ ఫెన్సింగ్ (ప్రహరీగోడ) నిర్మించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది

**ఆ మూడు జిల్లాల్లో భారీగా కబ్జాలు...** రంగారెడ్డి, మేడ్చల్– మల్కాజ్‌గిరి, సంగారెడ్డి వంటి జిల్లాల్లో కబ్జాల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణీకరణ వేగవంతం కావడంతో, ఈ జిల్లాల్లోని భూముల ధరలు ఆకాశాన్నంటాయి. దీంతో అక్రమార్కులు ప్రభుత్వ భూములను లక్ష్యంగా చేసుకొని, వందల ఎకరాలను కబ్జా చేశారు. ప్రభుత్వానికి చెందిన పోరంబోకు, వాగులు, చెరువులు, ఖాళీ స్థలాలు ఇలా ఏది దొరికితే దాన్ని కబ్జా చేసి, ప్లాట్లుగా మార్చి అమ్మేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వం కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోతున్నది. రియల్ ఎస్టేట్ విలువలు గణనీయంగా పెరగడంతో ప్రభుత్వ భూముల కబ్జాలు తీవ్రమయ్యాయి. ఈ జిల్లాల్లో కోట్ల రూపాయల విలువ చేసే వేల ఎకరాల గవర్నమెంట్ ల్యాండ్స్ ఉన్నాయి. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం, అధికారుల అవినీతి వల్ల ఈ భూముల్లో వందల ఎకరాలు ఇప్పటికే కబ్జాకు గురయ్యాయి. నకిలీ పత్రాలు సృష్టించడం, రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయడం, లేదా అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం ద్వారా కబ్జాలు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్ భూములు కాకుండా వివిధ రకాల ప్రభుత్వ భూములు 16 లక్షల ఎకరాలు పైనే ఉన్నాయి. ఈ లెక్కలపైన కూడా స్పష్టత లేదు.

**కొన్ని చోట్ల ప్రభుత్వ భూముల కబ్జాలు ఇవీ..!** రంగారెడ్డి జిల్లా మంచిరేవుల గ్రామ పరిధిలో సుమారు 60 ఎకరాల ప్రభుత్వ భూమిని నకిలీ పత్రాలు సృష్టించి, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారు. ఈ భూమిని ప్లాట్లుగా మార్చి అమ్మకాలు కూడా చేపట్టారు. నకిలీ పత్రాలను గుర్తించిన ప్రభుత్వం.. ఈ భూములను స్వాధీనం చేసుకోడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను ఇటీవల కూల్చి వేసింది. ఈ భూమి విలువ వందల కోట్ల రూపాయల్లో ఉంటుందని అంచనా.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శాతమ్రాయి గ్రామంలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్టుకు చెందిన 11 ఎకరాల భూములను స్థానిక రియల్టర్ కంపెనీ (అనీష్ కన్‌స్ట్రక్షన్స్), రాజకీయ నాయకుడు కలిసి కబ్జా చేసి, అసఫ్ జాహీ వారసుల నుంచి కొనుగోలు చేసినట్టు తప్పుడు డాక్యుమెంట్లు చూపించారు. ఇటీవల ప్రభుత్వం స్థానికుల ఫిర్యాదులతో అక్కడ తాత్కాలిక నిర్మాణాలను తొలగించి.. తిరిగి స్వాధీనం చేసుకున్నది.

రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలో 6 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురైంది. చివరికి స్థానికులు కోర్టుకు వెళ్లడంతో.. రక్షించాలని రెవెన్యూ అధికారులను కోర్టు ఆదేశించింది.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని ప్రభుత్వ భూములను, ముఖ్యంగా దక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (దిల్)కు చెందిన భూములను ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడ ఫామ్‌హౌస్‌లు, వెంచర్‌లు కూడా వేయడానికి ప్రయత్నించారు. ఈ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఈ ల్యాండ్స్ చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించి, హద్దులను స్పష్టంగా గుర్తించేందుకు చర్యలు చేపట్టింది.మేడ్చల్ జిల్లాలోని ప్రసిద్ధ కీసరగుట్ట శివాలయం, శామీర్‌పేటలోని నరసింహస్వామి ఆలయానికి చెందిన వందల ఎకరాల దేవాదాయ భూములు కబ్జా అయ్యాయి. ఈ భూములను నకిలీ రిజిస్ట్రేషన్లు, నకిలీ పట్టాలతో ప్రైవేట్ వ్యక్తులు తమ పేరు మీద మార్చుకున్నారు. దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ సంయుక్తంగా ఈ భూములపై సర్వే నిర్వహిస్తున్నాయి. నకిలీ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి.. భూములను ఆలయాలకు అప్పగించేందుకు చర్యలు చేపట్టాయి.

# పెన్షన్లు పెంచకుంటే ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

- జగదేవపూర్ కార్యాలయం ముట్టడి విజయవంతం



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 15 :** వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు చేతివృత్తుదారుల ఆసరా పింఛన్దారుల పింఛన్లు పెంచాలని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో జగదేవపూర్ మండల తాహసిల్దార్ కార్యాలయా ముట్టడి విజయవంతంగా ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మరిచి వికలాంగులను చేయూత పింఛన్దారులను మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మొదటి నెల నుంచి 4016 ఉన్న వికలాంగుల పింఛను 6016 ఇస్తామని చేయూత పింఛన్లు అన్నిటిని 2016 నుండి 4016 కీ ఇస్తామని చెప్పి ఇప్పటికీ 20 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంచలేదని వాపోయారు గత రెండు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ ధరలు అనేక పోరాటాలు సభలు చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరు వచ్చినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షన్లు పెంచకుంటే కొత్త పెన్షన్ ఇవ్వకుంటే అన్ని వర్గాలను కలుపుకొని రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు జగదేవ్పూర్ మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు చేతివృత్తుల కార్మికులు పెన్షన్లు తీసుకునే ప్రతి ఒక్కరు కొత్తగా పెన్షన్ల అప్లై చేసుకునే వారు భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు అనంతరం జగదేవపూర్ తహసిల్దార్ గారికి వినత వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలోవి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూమా దేవదానం మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు మాసపాక యాదగిరి వి హెచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంద్రు ఉప్పలయ్య ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జంగని బాలకిషన్ ఉపాధ్యక్షులు కర్రయ్య ఎం ఎస్ పి గడ్డం వెంకటేష్ ఎమ్మార్పీఎస్ వట్టిపల్లి గ్రామ అధ్యక్షులు కుమార్ తిగుల ఆంజనేయులు విహెచ్పిఎస్ మండల బాలకిషన్ పోసాన్ పల్లి రమేశ్, పోసాన్ పల్లి కిష్టయ్య సాయిలు ఉపాధ్యక్షులుకడప కుమార్ తిగున్నసాపూర్ గ్రామ అధ్యక్షులు మాసపక నరసింహులు జేఏసీ ఉపాధ్యక్షులు యాదగిరి వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ప్రవేటు హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ
- అధికారి మధు సూడాన్



**భూపాల పల్లి సెప్టెంబర్ 15(సమయం న్యూస్) :** ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అధిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ హెచ్చరించారు. సోమవారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం కంపల్సరీ అని రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్ పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలందించాలని ఎవరైనా వెళ్ళిపోయినా, కొత్తగా చేరినచో డాక్టర్లను గాని స్టాఫ్ ను గానీ యాడ్ చేయించుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగునటువంటి ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం మహిళలకు అందించు నటువంటి సేవలకై స్పెషలిస్టులైన డాక్టర్లు తమ సేవలను అందించాలని కోరారు. అల్ట్రా సౌండ్ మిషన్స్ ఉపయోగిస్తున్న హాస్పిటల్స్ విధిగా ఫారం ఎఫ్ ఆన్లైన్ చేయాలని, రిపోర్టును ఆఫీసులో ప్రతినెల మూడో తేదీ లోపు సబ్మిట్ చేయాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయడం నేరమని అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. సి సెక్షన్ ఆడిట్ ఫార్మ్ విధిగా ప్రతి నెల మూడో తేదీ లోపు ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కోరినటువంటి ఆసుపత్రిలలో 50% రాయితీ వైద్య సేవల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు మరియు మేనేజ్మెంట్ సిబ్బంది, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి, ఇన్చార్జి డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి



**ఖమ్మం, సెప్టెంబర్ 15:( సమయం న్యూస్ ) :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో ఉన్న వాటికి సంబంధించి పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యల వివరాలు అందించాలని, దీనిపై డిఆర్ఓ సమీక్ష చేయాలని అన్నారు. ఈఈ హౌసింగ్, డిఆర్డిఓ, డిపిఓ, డి.ఎం.హెచ్.ఓ, వివిధ శాఖల వద్ద పత్రికలలో వచ్చిన వ్యతిరేక వార్తలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన రిపోర్ట్ పెండింగ్ ఉన్నదని, వీటిని సకాలంలో సమర్పించాలని అన్నారు ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ను స్వచ్ఛతలో ఆదర్శంగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయ శంకర్ భూపాల పల్లి సెప్టెంబర్ 15( సమయం న్యూస్).:** ప్రతి గ్రామం – ప్రతి పంచాయతి – ప్రతి పట్టణం స్వచ్ఛతలో ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్న స్వచ్ఛత హీ సేవ – 2025 కార్యక్రమాలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూస్వచ్ఛతతో పల్లెలు మెరవాలని కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని తెలిపారు. స్వచ్ఛోత్సవ్ థీమ్‌తో ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ 15 రోజుల్లో గ్రామాలు, మున్సిపాలిటీలో నిర్వహించాల్సి ఉంటుందని, అందులో ముఖ్యంగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలను శుభ్రపరచడం, శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించడం, వేస్ట్ నుండి ఆర్ట్ క్రియేట్ చేయడం, ఫుడ్ స్ట్రీట్ లను క్లీన్ చేయడం, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఇట్టి మహోన్నత కార్యక్రమంలో అన్ని శాఖలు భాగస్వామ్యంతో వివిధరకాల కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందని వివరించారు.జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఇట్టి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పరిశుభ్రతను తమ వ్యక్తిగత, సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డిఓ బాలకృష్ణ, డిఈఓ రాజేందర్, మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఎస్బిఎం జిల్లా కో ఆర్డినేటర్లు భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి



**సంగారెడ్డి సెప్టెంబర్ 15( సమయం న్యూస్).:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) – 2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు.సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) నుండి ఆదేశాలు అందిన వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్ని జిల్లాలు తగిన ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో ఎలాంటి పొర పాట్లు, తప్పిదాలకు తావులేకుండా ఈ ప్రక్రియ జరగాలన్నారు. 2002 ఓటరు జాబితాను 2025 జాబితాతో సరిపోల్చుకోవాలని, ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో భాగంగా సూపర్వైజర్లు, బి.ఎల్.ఓలకు ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు . 2002లో ఉన్న నియోజకవర్గాల గ్రామాల వివరాలను, ప్రస్తుతం (2025) నియోజకవర్గాల వారీగా ఉన్న రెవెన్యూ గ్రామాల వివరాలతో సమన్వయం చేయాలని సూచించారు. మ్యాపింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని, రెవెన్యూ మ్యాప్‌ను శుక్రవారం లోపు సమర్పించాలని కలెక్టర్, తహసిల్దార్లకు సూచనలు అందజేయబడ్డాయి.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్డీవోలు పాండు, దేవుజ, కలెక్టరేట్ ఏఓ ఆంథోనీ, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు విజయలక్ష్మి, వివిధ మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**బయ్యారం/మహబూబాబాద్, సెప్టెంబర్.15( సమయం న్యూస్) :** విద్య, వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం మండలం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాటశాల యందు విద్యార్థుల కిచెన్ హాల్, డైనింగ్ హాల్, మ్యూజిక్ గది,తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి బోధనాంశాల పై వారి యొక్క సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో పాటాలు బోదించాలని, షెడ్యుల్ ప్రకారం సిలబస్ ను పూర్తి చేసి పాట్యంశాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలని, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. మెనూ ప్రకారం పరిశుభ్రమమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.అనంతరం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని జనరల్ మేల్, ఫిమేల్ వార్డులను, పిల్లల వార్డులను తనిఖీ చేసి అక్కడి పేషెంట్ల యొక్క వివరాలను, వారికి అందుతున్న వైద్యసేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, ఆసుపత్రి కు వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వైద్యానికి సంబందించిన అన్ని సదుపాయాలని కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాదులకు సంబందించిన మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.

ఇట్టి తనిఖీలలో కలెక్టర్ వెంట ఈ.ఎం.ఆర్.ఎస్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ జగదీశ్వర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ ) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

● 2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితా తో పోల్చాలి

● స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై

● జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఈఓ




**వికారాబాద్,సెప్టెంబర్,15-09(సమయం న్యూస్) :** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లో 2002 ఓటరు జాబితా ను 2025 ఓటరు జాబితా తో సరి చూసుకొని త్వరగా మ్యాపింగ్ ప్రక్రియ ను పూర్తి చేయాలనీ %జు=ా% లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రేని కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండ్ నెమత్ హాలీ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి

● ఈ నెల 21న చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు

● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

● హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో

● బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం



**హనుమకొండ సెప్టెంబర్ 15( సమయం న్యూస్).** బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, పద్మాక్షి, వెయ్యి స్తంభాల దేవాలయాల ప్రధానార్చకులు శంకర శాస్త్రి, గంగు ఉపేంద్ర శర్మ, పోలీస్ శాఖ నుండి హనుమకొండ ఏసిపి నరసింహారావు, వైద్య ఆరోగ్యశాఖ నుండి డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ నుండి ఎస్ఈ మధుసూదన్, ఆర్ అండ్ బి శాఖ నుండి ఈఈ సురేష్ బాబు తమ తమ శాఖల తరపున చేసే ఏర్పాట్లను వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని, అదే రోజున జిల్లాలోని చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద ఘనంగా బతుకమ్మ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొంటారు కాబట్టి ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను బందోబస్తుకు కేటాయించాలన్నారు. అదేవిధంగా తాగునీరు అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో కూడా బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు జరగనున్న ఆలయాల వద్ద ప్రశాంతంగా సాగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టం, టెంపరరీ టాయిలెట్స్, బ్యారికేడింగ్, తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, వివిధ శాఖల అధికారులు, వేద పండితులు పాల్గొన్నారు

# అంకితభావంతో నగర పాలక ప్రజలకు మెరుగైన సేవలందించాలి

● జీహెచ్ఎంసీలో 32 మందికి కారుణ్య నియామక పత్రాలు

అందజేసిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




**హైదరాబాద్, సెప్టెంబర్ 15,( సమయం న్యూస్).:** ప్రజలకు ఉత్తమ సేవలను అందించడం ద్వారా జీహెచ్ఎంసీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. కష్టపడి బాగా పనిచేయాలని నూతనగా ఉద్యోగాలకు సూచించారు. జీహెచ్ఎంసీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తూ.. మృతి చెందిన ఉద్యోగుల వారసులు 32 మందికి కారుణ్య నియామకాల క్రింద జీహెచ్ఎంసీ ఉద్యోగాలు కల్పించింది. వీరికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సోమవారం సాయంత్రం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాల యంలో నియామక పత్రాలను అందించారు. 32 మందిలో 10 మంది జూనియర్ అసిస్టెంట్ లు గా,17 మంది ఆఫీస్ సబార్డినెట్ లుగా, 5 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్ లుగా వివిధ విభాగాల్లో పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ...మీకు మంచి భవిష్యత్తు ఉంది. సానుకూల దృక్పథం తో ,ఫిర్యాదులు లేకుండా ఉత్తమ పనితీరు కనబరచాన్నారు. విధి నిర్వహణలో సమయ పాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి పరిశ్రమ బాధితులకు న్యాయం చేయండి

- ప్రజావాణిలో కలెక్టర్ ను కలిసిన జెఎసి సభ్యులు



**పటాన్ చెరు, సెప్టెంబర్ 15(సమయం) :** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా పాశం మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న జరిగిన ఘోర ప్రమాదంలో మృతి చెందిన 54 మంది కార్మికుల కుటుంబాలకు పూర్తి స్థాయి నష్టపరిహారం అందించాలని కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ అశోక్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన మరుసటి రోజు జూలై 1న పరిశ్రమకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతి బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ప్రకటించినట్లు గుర్తు చేశారు. అయితే ఇప్పటివరకు కొందరికి 45 లక్షలు, మరికొందరికి 25 లక్షల చొప్పున మాత్రమే యాజమాన్యం అందించిందని తెలిపారు. మిగిలిన మొత్తాన్ని కూడా కోటి రూపాయలుగా త్వరితగతిన అందించాలని కలెక్టర్ ను ప్రజావాణి వేదికగా డిమాండ్ చేశారు. యాజమాన్యం నిర్లక్ష్య వైఖరితో బాధిత కుటుంబాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయని, బాధితులకు హామీ ఇచ్చిన మేరకు ప్రభుత్వం, పరిశ్రమ యాజమాన్యం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కోల్కురి నర్సింహారెడ్డి, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, సిఐటియు నాయకుడు మాణిక్యం, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రహమాన్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్మిక సంఘాలు స్పష్టం చేసిన విధంగా న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించాయి.

# ప్రజావాణి విన్నపాలను వెంటనే పరిష్కరించండి.

● జిల్లా కలెక్టర్ అభిలాష్ నభినవ్



**నిర్మల్ సెప్టెంబర్ 15(సమయం న్యూస్) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి వెంటనే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి అనంతరం అధికారులతో మాట్లాడిన కలెక్టర్, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్త్ నారి %-% స్వశక్తి పరివార్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మహిళలకు రక్తహీనత, బిపి, థైరాయిడ్, టిబి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నిపుణ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరగనున్న పోషణ్ మా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రత్యేక పోషకాహార కార్యక్రమాలు నిర్వహించి ఎనీమియా ముక్త నిర్మల్ సాధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ వందశాతం హాజరు కావాలన్నదే తమ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ విజయం భారత్ సైన్యానికి అంకితం

## టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ ప్రకటన

దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ 2025 మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని సాధించింది. ఈ విజయం పై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సంతృప్తిని వ్యక్తం చేశాడు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో బాధితులు, కుటుంబాలకు ఆయన నివాళులర్పించారు. భారత సాయుధ దళాలకు సంఘీభావం తెలిపారు. పాకిస్తాన్‌పై సాధించిన విజయాన్ని భారత్ ఆర్మీ ధైర్యసాహసాలకు అంకితం చేశారు. జట్టు ప్రదర్శన వారికి గర్వకారణంగా ఉంటుందని ఆకాంక్షించారు. "ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. సరైన సందర్భం, సమయాన్ని వెచ్చించి, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితుల కుటుంబాలకు మేము అండగా నిలుస్తాము."మేము మా సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం. చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించిన మా సాయుధ దళాలన్నింటికీ ఈ విజయాన్ని అంకితం చేయాలనుకుంటున్నాము. "వారు మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటారని ఆశిస్తున్నాను. వారి ఆనందం కోసం మాకు అవకాశం దొరికినప్పుడల్లా మైదానంలో అలరిస్తూనే ఉంటాం" అని భారత కెప్టెన్ సూర్యకుమార్ కామెంట్స్ చేశాడు. సూర్యకుమార్ విజయాన్ని ప్రతిబింబిస్తూ, ఈ గెలుపు దేశానికి " సంపూర్ణమైన రిటర్న్ గిఫ్ట్"గా అభివర్ణించాడు. పాకిస్తాన్‌పై ఆధిపత్యం చెలాయించిన భారత కెప్టెన్ జట్టును అద్భుతంగా నడిపించాడు. సూర్యకుమార్ 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, ఏడు వికెట్లు చేతిలో ఉండగా కేవలం 15.5 ఓవర్లలో 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్‌లో స్ఫూర్తిని నింపాడు. ప్రత్యర్థి ఎవరనేది సంబంధం



లేకుండా, జట్టు కోసం ప్రతి మ్యాచ్‌ను గెలిచేలా సిద్ధంగా ఉండటం, ఫోకస్డ్‌గా స్థిరంగా ఉండటమే తమ ప్రాముఖ్యత అని భారత కెప్టెన్ నొక్కి చెప్పాడు. స్పిన్నర్ల పాత్రను హైలైట్ చేస్తూ, మిడిల్ ఓవర్లలో వారి చేసే పని ఆటకు టోన్‌ను మార్చేస్తుందని అన్నాడు. కుల్దీప్ యాదవ్ గేమ్ ప్లాన్‌కు కట్టుబడి ఉండటం వల్లే అద్భుతం చేయగలిగాడని ప్రశంసించాడు. భారత స్పిన్ త్రయం - కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి అద్భుతమైన స్పెల్‌తో పాకిస్తాన్ బ్యాటింగ్ లైనప్‌ను ఛేదించారు. వారిని 20 ఓవర్లలో 127/9కి పరిమిత చేశారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అభిషేక్ శర్మ భారత్‌కు మంచి ఆరంభాన్ని అందించాడు. బౌండరీలు, సిక్సరలుతో విరుచుకుపడ్డాడు. ఓ దశలో టాప్-ఆర్డర్ వికెట్లు పడిపోయిన తర్వాత కూడా, సూర్యకుమార్ యాదవ్ తిలక్ వర్మ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత్‌ను సులభంగా విజయం దిశగా నడిపించారు. ఈ విజయం మైదానంలో విజయం కంటే ఎక్కువ. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో వచ్చిన ఈ విజయం మెన్ ఇన్ బ్లూకు మరింత స్పెషల్ గా చెప్పవచ్చు. భారత్‌పై భారీ స్కోరు నమోదు చేయాలనే టార్గెట్‌తో పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ వారి టాప్ ఆర్డర్ తడబడింది, మొదటి రెండు ఓవర్లలోనే రెండు వికెట్లు పడిపోయాయి. భారత్ బౌలింగ్ యూనిట్ మరోసారి ఆధిపత్యం చెలాయించింది. వికెట్లు తీస్తూ, డాట్ బాల్స్ వేస్తూ పాకిస్తాన్‌ను ఎక్కువ టైం సైలెంట్‌గానే ఉంచింది. స్పిన్నర్లు అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఎక్కువ పరుగులు ఇవ్వకుండా క్రమం తప్పకుండా వికెట్లు తీసుకున్నారు. సైమ్ అయూబ్ చేతిలో మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ భారత్ తన లక్ష్యాన్ని ఈజీగానే ఛేదించింది. తొలి బంతి నుంచే పాకిస్తాన్ బౌలర్లపై భారత్ బ్యాటర్లు ఆధిపత్యం ప్రదర్శించారు. మొత్తానికి మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో పాకిస్తాన్‌పై భారత్ పై చేయిసాధించింది.

## సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు




భారత ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికయ్యారు. ఈ రేసులో న్యూజిలాండ్, వెస్టిండీస్ ఆటగాళ్ల నుండి ఆయనకు గట్టి పోటీ ఎదురైంది. కానీ, చివరికి సిరాజ్ విజయం సాధించారు. ఆగస్టు 2025 నెలకిగాను ఆయనకు ఈ అవార్డు లభించింది. సిరాజ్‌తో పాటు ఈ రేసులో మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్ కూడా నామినేట్ అయ్యారు. కానీ, భారత పేసర్ వారిద్దరిపై పైచేయి సాధించారు. ఇంగ్లాండ్ పర్యటనలో టెస్ట్ సిరీస్‌ను డ్రా చేయడంలో మొహమ్మద్ సిరాజ్ పాత్ర చాలా కీలకంగా ఉంది. 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమంగా ముగిసింది. అందులో మొహమ్మద్ సిరాజ్ బంతితో అత్యంత విజయవంతమైన ఆటగాడిగా నిలిచారు. అతను 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో అత్యధికంగా 23 వికెట్లు తీశారు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో సిరాజ్ 2 సార్లు 5 వికెట్లు, 1 సారి 4 వికెట్లు తీసి అద్భుతం చేశారు. ఆయన 32.43 సగటుతో 23 వికెట్లు పడగొట్టారు. ఇంగ్లాండ్‌తో జరిగిన 5 టెస్టుల సిరీస్‌లో సిరాజ్ అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు మాత్రమే కాదు. ఆయన అత్యధికంగా 1113 బంతులు కూడా వేశారు. సిరాజ్‌కు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలిపించడంలో ఆయన ఓవల్ టెస్ట్‌లో వేసిన స్పెల్ నిర్ణయాత్మక పాత్ర పోషించింది. ఆగస్టు నెలలో ఆయన ఆడిన ఏకైక టెస్ట్ అదే, దానివల్లే ఆయనకు ఈ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు లభించింది. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఓవల్ టెస్ట్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 21.11 సగటుతో మొత్తం 9 వికెట్లు తీసుకున్నారు. ఆయన అద్భుతమైన ప్రదర్శన టీమిండియా ఆ టెస్ట్‌ను గెలవడానికి, సిరీస్‌ను డ్రా చేయడానికి కూడా సహాయపడింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో అన్ని టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ మొహమ్మద్ సిరాజ్ మాత్రమే. ఆగస్టు 2025 కోసం ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అయిన తర్వాత సిరాజ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకు చాలా ప్రత్యేకం అని అన్నారు. ఆండర్సన్-టెండూల్కర్ సిరీస్ చాలా జ్ఞాపకాలను మిగిల్చిందని, రెండు జట్ల మధ్య గట్టి పోటీ జరిగిందని చెప్పారు. సిరాజ్ ఇంకా మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకెంత ముఖ్యమో తన సపోర్ట్ స్టాఫ్, మిగతా ఆటగాళ్లకు కూడా అంతే ముఖ్యం అని చెప్పారు. ఇది తనపై వారు ఉంచిన నమ్మకానికి దక్కిన విజయం అని తెలిపారు. భారత జెర్సీలో తన లక్ష్యం ఎప్పుడూ తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే అని అన్నారు.

## టీమిండియాకు పాయింట్స్ టేబుల్‌లో భారీ నష్టం

ఆసియా కప్ 2025లో అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్ భారత్, పాకిస్థాన్ మధ్య దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు అద్భుతంగా ఆడి పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో భారత జట్టు టోర్నమెంట్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ గెలుపుతో టీమిండియా దాదాపుగా సూపర్-4కు అర్హత సాధించింది. అయితే, ఈ అద్భుతమైన ప్రదర్శన తర్వాత కూడా టీమిండియాకు ఒక పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాయింట్స్ టేబుల్‌లో భారీ నష్టం ఎదుర్కొంది. గ్రూప్-ఎలో భారత్, పాకిస్థాన్, ఒమన్, యూఏఈ జట్లు ఉన్నాయి. టీమిండియా తమ మొదటి రెండు మ్యాచ్‌లలో గెలిచి 4 పాయింట్లు సాధించి టేబుల్‌లో అగ్రస్థానంలో ఉంది. అయితే, నెట్ రన్ రేట్ విషయంలో మాత్రం టీమిండియాకు నష్టం జరిగింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో భారత్ పవర్ ప్లేలోనే మ్యాచ్‌ను ముగించింది. దీనితో భారత్ నెట్ రన్ రేట్ 10.483కు చేరుకుంది. కానీ, పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 128 పరుగుల



లక్ష్యాన్ని 15.5 ఓవర్లలో ఛేదించడం వల్ల టీమిండియా నెట్ రన్ రేట్ ఇప్పుడు 4.793కి తగ్గింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌కు భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదటి ఓటమి ఎదురైంది. దీనితో అది గ్రూప్-ఎ పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌ల తర్వాత ఆ జట్టుకు 2 పాయింట్లు ఉన్నాయి. కానీ, ఈ ఓటమి వారి నెట్ రన్ రేట్‌పై నేరుగా ప్రభావం చూపింది. పాకిస్థాన్ ఎన్ఆర్ఆర్ గతంలో 4.650 ఉండగా, ఇప్పుడు 1.649కి పడిపోయింది. ఒమన్, యూఏఈ జట్లు తమ మొదటి మ్యాచ్‌లలో ఓడిపోయి ఇప్పటివరకు ఎలాంటి పాయింట్లు సాధించలేదు. గ్రూప్-బిలో ఆఫ్ఘనిస్తాన్ జట్టు అగ్రస్థానంలో ఉంది. అది ఒక మ్యాచ్ ఆడి, అందులో గెలిచి 2 పాయింట్లు సాధించింది. దాని నెట్ రన్ రేట్ 4.700 ఉంది. శ్రీలంక కూడా ఒక మ్యాచ్ గెలిచి 2 పాయింట్లు సాధించినప్పటికీ, దాని నెట్ రన్ రేట్ 2.595 ఉండటం వల్ల రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్, హాంకాంగ్ జట్లు తమ మొదటి మ్యాచ్‌లలో ఓడిపోయి ఇప్పటివరకు ఎలాంటి పాయింట్లు సాధించలేదు. గ్రూప్-ఎలో భారత్ వరుసగా రెండు విజయాలు సాధించి సూపర్-4కు చాలా దగ్గరగా చేరుకుంది. పాకిస్థాన్ కూడా ముందుకు వెళ్లాలంటే మిగిలిన మ్యాచ్‌లలో తప్పనిసరిగా గెలవాలి. గ్రూప్-బిలో ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక జట్లు బలమైన పోటీదారులుగా కనిపిస్తున్నాయి.

## ఐసీసీ మ్యాచ్ రిఫరీని టార్గెట్ చేసిన పీసీబీ




ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్ తర్వాత చోటుచేసుకున్న నో-హ్యాండ్ షేక్ వివాదంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తీవ్రంగా స్పందించింది. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను ఆసియా కప్ 2025 మ్యాచ్ రిఫరీల ప్యానెల్ నుండి తొలగించాలని డిమాండ్ చేసింది. దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్, పాక్‌ను ఓడించిన తర్వాత భారత ఆటగాళ్లు హ్యాండ్ షేక్ చేయకుండా వెళ్లిపోయారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే విక్టరీ తర్వాత నేరుగా మైదానం నుంచి బయటకు వెళ్లిపోయారు. భారత జట్టుపై ఫిర్యాదు చేసిన పీసీబీ, ఇప్పుడు మ్యాచ్ రిఫరీపై కూడా చర్యలకు దిగింది. "ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్, స్పిరిట్ ఆఫ్ క్రికెట్‌కు సంబంధించిన ఎంసీసీ చట్టాలను ఉల్లంఘించారని ఆరోపిస్తూ మ్యాచ్ రిఫరీపై ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. ఆసియా కప్ నుండి మ్యాచ్ రిఫరీని తక్షణమే తొలగించాలని పీసీబీ డిమాండ్ చేసింది" అని పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ క్రిక్‌బజ్ ద్వారా ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేయడానికి కారణం, టాస్ సందర్భంగా మ్యాచ్ రిఫరీ పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘాను భారత కెప్టెన్ సూర్యకుమార్‌తో షేక్ హ్యాండ్ చేయవద్దని కోరారని ఆరోపణలు రావడమే. ఈ ప్రవర్తనపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. "భారత ఆటగాళ్లు షేక్ హ్యాండ్ చేయకపోవడంపై జట్టు మేనేజర్ నవీద్ చీమా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని భావించారు. దీనికి నిరసనగా మేము మా కెప్టెన్‌ను మ్యాచ్ తర్వాత జరిగే కార్యక్రమానికి పంపించలేదు" అని పీటీఐ నివేదించిన పీసీబీ ప్రకటనలో పేర్కొంది. టాస్ సందర్భంగా పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా బ్యాటింగ్ ఎంచుకున్న తర్వాత సూర్యకుమార్ అతనితో కరచాలనం చేయలేదు. పాకిస్థాన్ జట్టు షాహీన్ షా అఫ్రిది చివరిలో మెరుపులు మెరిపించిన తర్వాత కేవలం 127/9 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ ఏడు వికెట్లు, 25 బంతులు మిగిలి ఉండగానే 128 పరుగుల లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. సూర్య కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడి 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, చివరిలో సిక్స్ కొట్టాడు. దీని తర్వాత అతను, దూబే నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయారు. పాకిస్థాన్ జట్టుతో కరచాలనం చేయలేదు.

## దేశానికి ఎల్లప్పుడూ గర్వకారణంగా ఉండేలా జట్టు కృషి

### భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్

ఆసియా కప్ 2025లో భాగంగా ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య క్రికెట్ సమరం జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా పాకిస్థాన్ జట్టు చిత్తుగా ఓడించింది. భారత జట్టు 7 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని తన సొంతం చేసుకుంది. ఈ విజయంతో టీమిండియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. టీమిండియా ఆటగాళ్ల ఆట తీరు పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. మ్యాచ్ అనంతరం ఓ కొత్త వివాదం మొదలైంది. భారత జట్టు విజయం సాధించిన వెంటనే బ్యాటర్లు సూర్యకుమార్ యాదవ్, శివం దూబే సహా ఏ ఇతర భారత ఆటగాడు కూడా పాకిస్థాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి ముందుకు రాలేదు. దీంతో పాకిస్థాన్ జట్టు మైదానాన్ని విడిచి వెళ్లిపోయింది. ఈ ఘటనపై భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ ఓ కీలక ప్రకటన చేశారు. గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. ఈ విజయం కేవలం ఒక మ్యాచ్‌లో గెలుపు మాత్రమే కాదని.. దీని వెనుక ఒక ప్రత్యేక కారణం ఉందని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పహల్గాం దాడిలో అమరులైన వారి కుటుంబాలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా.. భారత సాయుధ బలగాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌కు కృతజ్ఞతలు చెప్పాలనుకున్నామని పేర్కొన్నారు. దేశానికి ఎల్లప్పుడూ గర్వకారణంగా ఉండేలా జట్టు కృషి చేస్తుందని గౌతమ్ గంభీర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో భారత ఆటగాళ్లు క్రీడాస్ఫూర్తి కన్నా దేశభక్తికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని స్పష్టమైంది. ఈ విజయం భారత జట్టుకు సూపర్ 4లో స్థానాన్ని దాదాపుగా ఖాయం చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే పాకిస్థాన్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 127 పరుగులే చేయగలిగింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ అత్యుత్తమంగా రాణించి 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన టీమిండియా కేవలం 15.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసి సునాయాసంగా గెలిచింది.




## పాకిస్థాన్ పనికి మాలిన జట్టు

### సునీల్ గవాస్కర్ విమర్శలు

భారత్ చేతిలో చిత్తయిన పాకిస్థాన్ జట్టుపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ విమర్శలు గుప్పించాడు. ప్రస్తుత పాకిస్థాన్ జట్టు పనికి మాలిన టీమ్ అని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన భారత్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్.. భారత బౌలర్ల ధాటికి 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులే చేసింది. భారత స్పిన్నర్లను ఎదుర్కోలేకపోయిన పాక్ బ్యాటర్లు మొత్తం 63 డాట్ బాల్స్ ఆడారు. ఓ దశలో పాకిస్థాన్ 100 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించింది. చివర్లో షాహీన్ షా అఫ్రిది దూకుడుగా గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 15.5 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన గవాస్కర్.. పాకిస్థాన్ ఆట ఆ జట్టు స్థాయికి తగ్గట్లు లేదన్నాడు. 'అజయ్ జడేజా, వీరేంద్ర సెహ్వాగ్, ఇర్ఫాన్ పఠాన్ నాతో ఏకీభవిస్తారో లేదో తెలియదు. కానీ నేను 1960 నుంచి పాకిస్థాన్ జట్టును గమనిస్తున్నాను. హనీఫ్ మొహమ్మద్ వంటి గొప్ప ఆటగాడిగా చూడటానికి నేను చర్చ్‌గేట్ స్టేషన్ నుంచి వాంఖడే స్టేడియం వరకు పరుగెత్తిన జ్ఞాపకాలు నాకు ఉన్నాయి. అప్పటి నుంచి పాకిస్థాన్ క్రికెట్‌ను నేను నిశితంగా చూస్తున్నాను. కానీ ఈ రోజు మొదటి సారి ఇది పాకిస్థాన్ జట్టు కాదనిపించింది. ఇదో పనికిమాలిన జట్టులా అనిపించింది.'అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. గవాస్కర్ వ్యాఖ్యలతో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీం అక్రమ్ ఏకీ భవించాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌ను రీడ్ చేయడంలో పాకిస్థాన్ యువ బ్యాటర్లు విఫలమయ్యారని చెప్పాడు. 63 బంతులు డాట్ చేశారని, అక్కడే మ్యాచ్ పోయిందని అభిప్రాయపడ్డాడు.





# శరవేగంగా పెద్ది సినిమా షూటింగ్

## దసరాకు మ్యూజికల్ సాంగ్ విడుదలకు సన్నాహాలు

గేమ్ ఛేంజర్' సినిమాతో ఈ ఏడాది పెద్దగా ఆకట్టుకోలేని రామ్‌చరణ్ ఇప్పుడు తన నెక్స్ట్ సినిమాతో మళ్ళీ మాస్‌ను ఉగ్రరూతలూగించేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం చరణ్ 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇది ఒక విలేజ్ స్పోర్ట్స్ రివెంజ్ డ్రామాగా రూపొందుతోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు.ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది.రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్స్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇక కర్ణాటకలోని మైసూరు ప్రాంతంలో వెయ్యి మందికి పైగా డ్యాన్సర్లతో షూట్ చేశారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో తెరకెక్కిన ఈ పాట సినిమాకే హైలైట్ కానుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే మార్చి 27న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయాలని టీమ్ ప్లాన్ చేసింది. కాగా, దసరా పండుగ సందర్భంగా 'పెద్ది' నుంచి ఓ మ్యూజికల్ సింగిల్ విడుదల చేయనున్నట్లు- సమాచారం. ఇప్పటికే రామ్‌చరణ్ ఆ పాటను విన్నట్టు-, అది అద్భుతంగా ఉందని మెచ్చుకున్నట్టు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ- జాన్వీ కపూర్ నటిస్తుండగా, సంగీత దర్శకుడిగా ఏఆర్ రెహమాన్ పనిచేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా రామ్‌చరణ్ క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. కొంతమంది అంతర్జాతీయ క్రికెటర్లు కూడా దానిని రీ-క్రియేట్ చేయడంతో, సినిమా పట్ల ఆసక్తి మరింత పెరిగింది. రామ్‌చరణ్ అభిమానులు 'గేమ్ ఛేంజర్' ఫ్లాప్ తరువాత ఈ సినిమాపైనే ఆశలు పెట్టుకున్నారు. సుకుమార్ శిష్యుడు డైరెక్ట్ చేస్తుండటం, కథలో విలేజ్ బ్యాక్‌డ్రాప్, క్రికెట్, రివెంజ్ అంశాలు ఉండటంతో పాటు-, ఏఆర్ రెహమాన్ సంగీతం మేజర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి.దసరా సీజన్‌లో మెగాస్టార్ చిరంజీవి తన కొత్త సినిమా షూటింగ్ ప్రారంభించనున్నట్టు- సమాచారం. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రం 'వాల్తేరు వీరయ్య' తరువాత వారి రెండో కాంబో కావడం విశేషం. దీంతో దసరాకి తండ్రి, కొడుకులిద్దరూ మెగా ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్ ఇవ్వనున్నట్టు- గాసిప్ ఫిలింనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది.



# సపోర్ట్ లేకుంటే రాణించడం కష్టమే

## నటి ప్రియాంక చోప్రా మనోగతం

చిత్రసీమలో బ్యాక్ గ్రౌండం సపోర్టు లేకుండా రాణించడం కష్టమే అని నటి ప్రయియాంక చోప్రా అభిప్రాయ పడ్డారు. 2000 సంవత్సరంలో మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకున్న అనంతరం నటి ప్రియాంక చోప్రా ఇండస్ట్రీక్రి వచ్చి స్టార్‌గా ఎదిగారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించడానికి గల కారణాన్ని వెల్లడించారు. తరతరాలుగా ఇండస్ట్రీల్రో కొనసాగుతున్న వారు స్టార్‌లుగా ఉన్నారు. అలాంటప్పుడు బయట నుంచి వచ్చినవారు పరిశ్రమలో కొనసాగడం అంత సులభం కాదు. కానీ, నేను ఎంతో కష్టపడి ఆఫర్లు అందుకొని సక్సెస్ అయ్యాను. ఏదైనా పట్టుదలతో ప్రయత్నిచడం నా అలవాటు. నేను ఇబ్బందిపడినట్లు- ఎవరూ పడకూడదనే ఉద్దేశంతో.. సినీ నేపథ్యం లేకుండా కొత్తగా ఇండస్ట్రీక్రి వచ్చేవారిని ప్రోత్సహించడానికే నిర్మాణసంస్థను స్థాపించానని ప్రియాంక తెలిపారు. 2015లో తాను పర్పుల్ పెబుల్ పిక్చర్స్‌ను స్థాపించడానికి బాలీవుడ్ పరిస్థితులే కారణమన్నారు. 2000 సంవత్సరం మిస్ వరల్డ్ కిరీటం గెలుచుకున్న తర్వాత ఇండస్ట్రీల్రో ఆఫర్లు వచ్చాయి. హిందీ, తమిళ సినిమాల్లో నటించడం మొదలుపెట్టా. ఆ తర్వాత రెండేళ్లకు బాలీవుడ్ పరిస్థితులు అర్థమయ్యాయి. సినీనేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చినవారిని ఎంత చులకనగా చూస్తారో తెలుసుకొన్నాను. ప్రియాంక నిర్మాణసంస్థలో 2016లో సంతోశ్ మిశ్రా దర్శకత్వంలో వచ్చిన భోజ్‌పురి మొదటి సినిమాగా విడుదలైంది. ఆ తర్వాత ఆమె నటించిన పలు చిత్రాలు విడుదలై విజయాన్ని అందుకున్నాయి. ఇక ప్రియాంక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఇది రూపొందుతోంది.

# నంవబర్ 7న జటాధర విడుదల

## సోషల్ మీడియా ద్వారా ప్రకటన



సక్సెస్, ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న యాక్టర్లలో ఒకడు సుధీర్ బాబు. ఈ టాలెంటె-డ్ యాక్టర్ ఈ సారి రూటు మార్చి సరికొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. సుధీర్ బాబు నటిస్తోన్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ తెలుగు, హిందీ బైలింగ్యువల్ సినిమాగా వస్తోంది. కాగా మేకర్స్ ఎన్నో రోజులుగా విడుదలపై నెలకొన్న డైలామాకు తెరదించారు. ఈ మూవీని నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ కూడా త్వరలో మొదలు కానున్నట్టు- ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టు-కున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్‌ను మేకర్స్ ఇప్పటికే విడుదల చేయగా.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషిస్తోంది. సుధీర్ బాబు నటించిన హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయని తెలిసిందే. దీంతో తన ఆశలన్నీ జటాధర సినిమాపైనే పెట్టు-కున్నాడు. మరి ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ సుధీర్‌బాబుకు ఎంతలా కలిసొస్తుందో చూడాలి.

# దుల్కర్ మూవీలో పూజాహెగ్డే

మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ ఇటీవలే కొత్త తెలుగు సినిమాను ప్రకటించాడని తెలిసిందే. దక్యూ41 వర్కింగ్ -టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమాను టాలీవుడ్ లీడింగ్ బ్యానర్ ఎస్ఎల్‌వీ సినిమాస్ తెరకెక్కిస్తోంది. ఈ చిత్రంలో పొడుగుకాళ్ల సుందరి పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇటీవలే ప్రకటించారు. కాగా మేకర్స్ ఇప్పుడు మరో క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. మరో స్టార్ రమ్యకృష్ణ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. రమ్యకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ విషయాన్ని ప్రకటించారు. బాహుబలి ఫ్రాంచైజీలో శివగామి లాంటి పవర్ ఫుల్ రోల్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది రమ్యకృష్ణ. ఇంతకీ రమ్యకృష్ణ ఈ ప్రాజెక్టులో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారన్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీతో రవి నేలకుడిటి డైరెక్టర్‌గా పరిచయమవుతున్నాడు. ప్రస్తుతం ఉ41 షూటింగ్ దశలో ఉంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్ ఇటీ-వలే విడుదలైన లోక చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. కాగా ఈ బ్యానర్‌లో ప్రస్తుతం నాని నటిస్తోన్న ది ప్యారడైస్ కూడా ఉంది.



# సంస్కారం లేని వార్తలు ప్రచారం

## జగపతి బాబు టాక్‌షోలో నటి మీనా ఆవేదన



చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీల్రోకి వచ్చిన మీనా అగ్ర కథానాయకుల సరసన నటించి స్టార్‌గా ఎదిగారు. తాజాగా జగపతిబాబుతో ఆమె 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి అతిథిగా హాజరై తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. స్టార్ హీరోలతో నటించిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కృష్ణ, రజనీకాంత్ ఇద్దరికీ తాను కూతురుగా, హీరోయిన్‌గా నటించినట్లు- చెప్పారు. నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ టాక్ షో 'జీ 5' లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇక తాను భర్తను కోల్పోయినప్పుడు సోషల్ మీడియాలో తనపై వచ్చిన న్యూస్‌పై మీనా అసహనం వ్యక్తంచేశారు. నా భర్త చనిపోయిన వారం తర్వాత నేను రెండో పెళ్లి చేసుకుంటున్నట్లు- రాశారు. వాళ్లకు కుటుంబాలు ఉండవా.. ఇలా రాస్తున్నారు. అని చాలా బాధపడ్డాను. ఆ తర్వాత ఎవరు విడాకులు తీసుకొన్నా నాతో పెళ్లి అని రాసేవారు. అలాంటి వార్తల వల్ల నాకు అసహ్యం వేసేదని తెలిపారు. 1986లో చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీల్రోకి వచ్చిన మీనా తమిళంతో పాటు- తెలుగులోనూ అగ్ర హీరోల సరసన నటించారు. రజనీకాంత్, చిరంజీవి, వెంకటేశ్, నాగార్జున, బాలకృష్ణ అందరితోనూ హిట్ సినిమాల్లో అలరించారు. కెరీర్‌లో మంచి అవకాశాలు వస్తున్నప్పుడే 2009లో విద్యాసాగర్‌ను వివాహం చేసుకున్నారు. ఆయన 2022లో అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం మీనా 'మూకుతి అమ్మన్ 2'లో నటిస్తున్నారు. చాలామంది నిర్మాతలు ఫ్లాప్‌లలో ఉన్నామని తక్కువ అమౌంట్‌తో సినిమా చేస్తున్నామని నన్ను సంప్రదించేవారు. నేను సరేనని అంగీకరించేదాన్ని. ఆ చిత్రాలు సూపర్‌హిట్ అయ్యేవి. తర్వాత నన్ను మర్చిపోయేవారు. ఎప్పుడూ ఇలానే జరిగేది. కెరీర్‌లో వరుస అవకాశాలు వస్తున్నప్పుడే పెళ్లి చేసుకున్నాను. ఆ తర్వాత పాప పుట్టిన రెండేళ్లకు మలయాళం సినిమా దృశ్యం కోసం నన్ను సంప్రదించారు. పాపను వదిలి వెళ్లలేక తిరస్కరించాను. వాళ్లు రిక్వెస్ట్ చేశారు. కథ రాసేటప్పుడు నన్ను దృష్టిలోపెట్టుకున్నట్లు- తెలిపారు. వేరే వారితో సినిమా చేయలేమన్నారు. దీంతో అంగీకరించాను. జగపతిబాబు నాకు ఎప్పుడూ పోటీనే.. మీ పక్కన నేను వస్తుంటే నన్ను ఎవరూ చూసేవారు కాదు. అందరూ మిమ్మల్నే చూసేవారు' అంటూ మీనా సరదా సంగతులు పంచుకున్నారు. దివంగత నటి సౌందర్యతో తన అనుబంధాన్ని పంచుకొని మీనా ఎమోషనల్ అయ్యారు. ఆరోజు ఎన్నికల ప్రచారానికి సౌందర్యతో పాటు- తాను వెళ్లాల్సిఉందని కాకపోతే షూటింగ్ కారణంగా కుదరక వెళ్లలేదన్నారు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# తమ కుమారుడికి కేటీఆర్ చేతుల మీదుగా నామకరణం చేయించుకున్న దంపతులు

- బీఆర్ఎస్ కు చెందిన జెడ్పీటీసీ దంపతుల కుమారుడికి 'సూర్యాంశ్' అని పేరు పెట్టిన కేటీఆర్
- కేటీఆర్ గారు ఇచ్చిన నేటి దీవెనలు మా కొడుకును ఆయనలాగే గొప్ప వ్యక్తిని చేస్తాయన్న నమ్మకం
- మాకు ఉందని సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు



**హైదరాబాద్ సెప్టెంబర్15( సమయం న్యూస్) :** పార్టీ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని పలువురు విభిన్న రీతుల్లో వ్యక్తం చేస్తుంటారు. సరిగ్గా అలాంటి అపురూపమైన ప్రేమను, గౌరవాన్ని చాటుకున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన లావణ్య, రాంబాబు దంపతులు. తమ కుమారుడికి పేరు పెట్టాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వద్దకు తమ బిడ్డను తీసుకువచ్చారు. కేటీఆర్‌ను కలిసిన దంపతులు తమ సంతోషాన్ని పంచుకుంటూ, తమ కొడుకుకు కేటీఆర్ చేతుల మీదుగా పేరు పెట్టడం తమ జీవితంలో మర్చిపోలేని గొప్ప సంఘటన అని విన్నవించారు. ఈ అపూర్వమైన క్షణం తమకు అత్యంత గౌరవనీయమని వారు తెలిపారు. వారి విజ్ఞప్తికి భావోద్వేగానికి గురైన కేటీఆర్, ఆ చిన్నారి యోగక్షేమాల గురించి ప్రేమగా మాట్లాడారు. బాబుకు ఏ అక్షరంతో పేరు పెట్టాలని కేటీఆర్ అడిగినప్పుడు, తమ కుటుంబ సభ్యులకు 'సు' అనే అక్షరంతో పేరు పెట్టాలని బ్రాహ్మణులు సూచించిన విషయాన్ని రాంబాబు, లావణ్య దంపతులు కేటీఆర్‌కు తెలియజేశారు. దీనితో, తన కొడుకు హిమాన్షు పేరును గుర్తు చేసుకుంటూ, 'సు' అక్షరంతో 'సూర్యాంశ్' అనే పేరును ఆ చిన్నారికి కేటీఆర్ పెట్టారు. తమ కుమారుడికి కేటీఆర్ తన సొంత కొడుకు హిమాన్షు పేరు మాదిరిగానే సూర్యాంశ్ అని పేరు పెట్టడం అత్యంత సంతోషాన్ని ఇచ్చిందని ఆ దంపతులు తెలిపారు. ఈ అపురూపమైన గడియలు తమ జీవితాంతం గుర్తుండిపోతాయని వారు భావోద్వేగంతో చెప్పారు. "ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన మాకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గం, అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం నుంచి జెడ్పీటీసీగా అవకాశం కల్పించి సమాజంలో గొప్ప గౌరవాన్ని ఇచ్చింది కేటీఆర్ గారే. అందుకే ఆయన పైన మాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. మా కుటుంబ పెద్దగా భావించి, ఆయన చేతుల మీదుగా మా కొడుకుకు నామకరణం చేయించుకున్నాం" అని వారు వివరించారు. "కేటీఆర్ గారు ఇచ్చిన నేటి దీవెనలు మా కొడుకును ఆయనలాగే గొప్ప వ్యక్తిని చేస్తాయన్న నమ్మకం మాకు ఉంది" అని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన అనంతరం, ఆ తర్వాత వారు తమ సొంత గ్రామానికి తిరిగి బయలుదేరి వెళ్లారు. తమ అభిమాన నేతతో గడిపిన ఈ క్షణాలను వారు జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. వారికి కేటీఆర్‌కు ప్రేమతో బహుమతిగా ఒక 'కేసీఆర్ కిట్టు'ను అందించారు.

# సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

- మహిళలు పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవలు
- సెప్టెంబర్ 17 న ప్రధానమంత్రి చే వర్చువల్ గా ప్రారంభం
- జిల్లాలో బాలానగర్ సి.హెచ్.సి.లో ప్రారంభం
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ సెప్టెంబర్15( సమయం న్యూస్).:** జిల్లాలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 02వరకూ "స్వస్త్ నారీ,సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని అమలు కు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారామహిళలు, పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగు తుందన్నారు.సెప్టెంబర్ 17 న ప్రధానమంత్రి చే వర్చువల్ గా ప్రారంభంలిజిల్లాలో బాలానగర్ సి.హెచ్.సి.లో ప్రారంభం అవుతుందని తెలిపారుఇందులో భాగంగా ఆరోగ్యశిబిరాలు ఏర్పాటుతో వీటి ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణఅవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన ముఖ్యమైన సేవలను అందించ నున్నట్లు పేర్కొన్నారు. స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమ కీలక అంశాలు కార్యకలాపాలు కలెక్టర్ వివరించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (ఏఏఎంలు) పి.హెచ్ సి.లు,అర్బన్ హెల్త్ సెంటర్ లు,సి.హెచ్.సి లు,ఏరియా ఆసుపత్రులలో మహిళల కోసం ఆరోగ్య శిబిరాల ఏర్పాటు,వైద్య సేవలు అందించడం జరుగుతుంది అన్నారుమహిళలకు వైద్యారోగ్య సేవలు అందించడంనేత్ర పరీక్షలు, రక్తపోటు.,రక్తంలో చక్కెర ,దంత పరీక్షలు, నోటి /రొమ్ము /గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు,రక్త హీనత పరీక్షలుటెలీ మానస్ సేవలు,టి.బి. పరీక్ష ,సికిల్ సెల్ ఎనీమియా ప్రత్యేక నిపుణులతో సంప్రదింపులు చేయడం జరుగుతుందిఆరోగ్య కరమైన జీవన శైలి నిర్వహణ10% చక్కెర మరియు వంట నూనెను తగ్గించడం ద్వారాఊబకాయాన్ని తగ్గించడం, స్థానికంగా లభించే ఆహారం గురించి తెలపడం, శిశు సంరక్షణ, శిశు మరియు బాలల ఆహార పద్ధతులు, రుతుస్రావ సంబంధ ఆరోగ్యం, పోషకాహారం గురించి తెలపడం, టేక్ హెూం రేషన్ పంపిణీ ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయడంమాతా శిశు సంరక్షణ కార్డు, ప్రధానమంత్రి మాతృ వందన కార్యక్రమంలో పేర్లు నమోదు, సికిల్ సెల్ కార్డు, పోషన్ ట్రాకర్లో లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ ,ప్రజాభాగస్వామ్యం తో రక్తదాన శిబిరాలు , నిశ్చయ్ మిత్ర వాలంటీర్ల రిజిస్ట్రేషన్, అవయవ దాతలు రిజిస్ట్రేషన్ తదితర సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.డిఆర్డిఏ మహిళా సంఘాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అంగన్వాడీ వర్కర్ లు, ఆశా, ఏ ఎన్.ఏం.లు,.స్వస్త్ నారిస్వశక్తి పరివార్ కార్యక్రమం గురించి అవగాహన కలిగించి మహిళ లు ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య సేవలు అందేలా చూడాలని తెలిపారు ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం స్వస్త్ నారి సశక్తి పరివార్ పోస్టర్ ను ఆవిష్కరించారుసమావేశంలో స్థానిక సంస్థలు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .కృష్ణ, డిప్యూటీ డాక్టర్ శశికాంత్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ నాయక్, వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారిని మంజుల, పాల్గొన్నారు

# చిరుత పులిని పట్టుకున్న ఫ్లోరెస్ట్ అధికారులు

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 15( సమయం న్యూస్). :** మహబూబ్ నగర్ జిల్లా వీరన్నపేట, టి.డి. గుట్ట ప్రాంతంలో గత కొన్ని రోజులుగా కనిపిస్తున్న చిరుతను సోమవారం ఉదయం విజయవంతంగా అటవీ శాఖ అధికారులు పట్టుకున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.

సోమవారం పట్టుకున్న చిరుతను జిల్లా అటవీ అధికారి కార్యాలయం లో జిల్లా కలెక్టర్ పరిశీలించి అటవీ సిబ్బందిని అభినందించారు.జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీ ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూఉదయం సుమారు 7:30 గంటలకు ట్రాప్ కేజ్లో చిక్కిన ఈ ఆడ చిరుతను, ఫీల్డ్ డ్యూటీలో ఉన్న సిబ్బంది ఉదయం 10:30 గంటలకు గుర్తించారు. వెంటనే ప్రాంతాన్ని చుట్టుముట్టి భద్రత కల్పించి, స్థానిక ప్రజల రాకపోకలు నిలిపివేసి, పోలీసుల సహకారంతో ప్రాంతాన్ని సురక్షితం చేశారు. వెటర్నరీ వైద్యుడిని పిలిపించి చిరుతను పరిశీలించగా, కేజ్లో తన్నుకోవడం వలన స్వల్ప గాయాలు ఉన్నట్లు గుర్తించారు.

ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు సిబ్బంది ట్రాక్టర్ సహాయంతో కేజ్ను కొండపై నుంచి కిందికి తీసుకువచ్చి, మధ్యాహ్నం 2:30 గంటలకు డీసీఎం వాహనంలో ఎక్కించి నెహ్రూ జూలాజికల్ పార్క్, హైదరాబాద్కు సురక్షితంగా తరలించారని తెలియపరిచినారు. అక్కడ చిరుతకు వైద్య చికిత్స కల్పించి దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతంలో చిరుతను వదిలి వేస్తారని ఆయన వెల్లడించారు.

# ఎస్.ఐ.ఆర్. నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**ఖమ్మం, సెప్టెంబర్15: ( సమయం న్యూస్ )** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ ) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో, రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఓటర్ జాబితా సవరణలకు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్. చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణపై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ 2002 ఎస్.ఐ.ఆర్. తరువాత ఓటు హక్కు సంక్రమించిన ప్రతి ఒక్కరి వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 15 (సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన సౌమ్య రెడ్డి (24) రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఇన్ఫోసిస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్న ఆమె, ఆదివారం సాయంత్రం స్నేహితులతో కలిసి ఎయిర్‌పోర్టుకు వెళ్లింది. విదేశానికి వెళ్తున్న మరో స్నేహితుడిని పంపించి తిరిగి వస్తున్న సమయంలో అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓఆర్ఆర్‌పై ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది.కారులో మొత్తం ఎనిమిది మంది ఉండగా, సౌమ్య రెడ్డి, నందకిశోర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించేలోపు సౌమ్య రెడ్డి మృతి చెందగా, నందకిశోర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మిగతా ఆరుగురికి మాత్రం ప్రాణాపాయం లేకుండా గాయాలే అయ్యాయి.యువతి అకాల మరణంతో వావిలాల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. స్థానిక ప్రజలు ఆమెను చదువులో, ఉద్యోగంలో రాణించిన ప్రతిభావంతురాలిగా గుర్తుచేసుకుంటున్నారు .

# అంగన్వాడి భవన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




**నిజామాబాద్, సెప్టెంబర్ 15( సమయం న్యూస్).** అంగన్వాడి కేంద్రాలకు నూతనంగా మంజూరైన భవన నిర్మాణాలను వెంటనే చేపట్టాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ.ఎస్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె చెల్లించే అవసరం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థల సేకరణ కోసం మండల తహసిల్దర్లను సంప్రదించి త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగా చేపట్టాల్సిన నిర్మాణాలు, సదుపాయాల కల్పన, మరమ్మతు పనులను తక్షణమే ప్రారంభించి, సకాలంలో పూర్తయ్యేలా, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. పోషణ్ అభియాన్ ను సమర్ధవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీడబ్ల్యూఓ రసూల్ బీ, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఇంజినీర్ల డే సందర్భంగా విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు



**పటాన్ చెరు, సెప్టెంబర్ 15(** :పటాన్ చెరు పట్టణంలో ఇంజినీర్ల డేను పురస్కరించుకుని భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. యువజన సేవ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, యండిఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, "మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశ ఆధునిక అభివృద్ధికి పునాది వేసిన మహానుభావుడు. సాగునీటి, తాగు నీటి ప్రాజెక్టులు, ఇంజినీరింగ్ రంగంలో చేసిన అసాధారణ కృషి ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ఇంజినీర్ల దినోత్సవం యువతలో సాంకేతిక ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంపొందించడంలో కీలకమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రారం శంకర్, యువజన సేవ సమితి అధ్యక్షులు బొడ్డుగారి విజయ్, వంగరి అశోక్, రఘు, షణ్ముక్, సతీష్, విజయ్ గౌడ్, సత్యనారాయణ, సంతోష్, అనిల్, వెంకటేష్ గౌడ్, నిరంజన్, అజ్మత్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు. %వీణ=% యువసేన సభ్యులు, యువజన సేవ కమిటీ సభ్యులు కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలి

**- జిన్నారం మండల జర్నలిస్టుల సంఘం**





**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 15(సమయం న్యూస్) :** జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అల్లి నగర్ సర్వే నంబర్ 27లో గల తెలంగాణ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ సిబ్బంది ఇటీవల తీసుకున్న చర్యలకు సంబంధించిన కథనాలను వివిధ పత్రికల్లో ప్రచురించారు. ఈ నేపథ్యంలో జహీరుద్దీన్ అనే వ్యక్తి మెట్రో ఈవినింగ్ పేపర్, సూర్య పేపర్ రిపోర్టర్లకు లీగల్ నోటీసులు పంపించడం స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. ఈ విషయమై జిన్నారం మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సూర్యనారాయణ, సీఐ రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా జహీరుద్దీన్ వ్యవహరిస్తున్నాడని పేర్కొంటూ, ఆయనపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయులపై ఇలాంటి లీగల్ నోటీసులు పంపడం సమాజానికి ఆందోళన కలిగించే విషయం అని స్థానికులు అభిప్రాయపడ్డారు. పత్రికా స్వేచ్ఛను కాపాడడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని, దీనిపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని రిపోర్టర్లు పాల్గొన్నారు.

# రాయపోల్ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత.



**రాయపోల్,సెప్టెంబర్,15:** రాయపోల్ మండలం కేంద్రంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయన్ని పెన్షన్ దారులు ముట్టడించారు. పద్మశ్రీ కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అయ్యగల్ల రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాసిల్దార్ కృష్ణమోహన్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ ను రూ. 6000 కు పెంచాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత గీత బీడీ కార్మికులు మరియు ఇతర పెన్షన్ దారులకు కూడా రూ. 4000 లు పెంచాలనన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉదహరించిన మాటలను ప్రభుత్వమే నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. పెన్షన్లలో పెంపును ప్రభుత్వం పక్కన పెట్టిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంఘం ఉపాధ్యక్షుడు అరికెల సత్తయ్య, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు బందారం సంతోష్, ఎమ్మార్పీఎస్ కోశాధికారి కొన్నింటి లక్ష్మణ్, రాంసాగర్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు యాదగిరి,మసన్ పల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**● బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్**




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 15 సమయం న్యూస్. :** బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నాగుల శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన తెలంగాణ పొలిటికల్ జాక్ ఆధ్వర్యంలోసోమవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. నాగుల శ్రీనివాస్ యాదవ్ స్వాగత ఉపన్యాసంలో తన సందేశాన్ని వినిపించారు. భారత దేశంతో పాటు తెలంగాణలో కూడా అవినీతి నిరుద్యోగ సమస్య స్వార్థం గుండాయిజం అనేక అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ముఖ్య భాగాలైన పోలీస్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ మిగతా కొన్ని డిపార్ట్మెంట్లో అవినీతి లంచగొండితనం విపరీతంగా పెరిగి పోయింది సామాన్యులు పేద ప్రజలు బ్రతకడమే కష్టమైపోయింది. లోకల్ బాడీ ఎలక్షన్లో నిజాయితీపరులైన సర్పంచులు వార్డ్ మెంబర్లు ఎంపీటీసీలు జడ్పీటీసీలు మండల అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్లు నిజాయితీపరులను ఎన్నుకొని స్వార్థపరులను సమూలంగా పక్కనపెట్టి ఈ ఎన్నికల్లో మంచివారిని నిజాయితీపరులను నిస్వార్థంగా సేవ చేసే వారిని మనమే ఎన్నుకుందామన్నారు, ఎమ్మెల్యే ఎంపీ నన్ను కూడా మంచివారిని ఎన్నుకుందాం. మీరందరూ దానికి సహకరించాలని ఈ ఉద్యమంలో పాల్గొనాలని కోరుతూఈ ఎన్నికల్లో గ్రామం నుండి హైదరాబాద్ పట్టణం వరకు నిజాయితీపరులను ప్రజాసేవలో నిస్వార్థంగా ఉన్నవారిని ఎన్నుకుందామని పిలుపునిచ్చారు. అధ్యక్షుల వారి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని ప్రసంగించడం జరిగింది. స్థానిక ఎన్నికల్లో బహుజనులంతా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలవారు అందరు కూడా పాల్గొని నిజాయితీపరులైన నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. దీర్ఘకాలంగా పేదలకు జరుగుతున్న అన్యాయం మనందరికీ తెలుసు బహుజనులకు రాజ్యాధికారమే మాస్టర్ కీ అధికారం సాధిస్తే అన్ని సమస్యలు దూరమవుతాయి. అందుకు ఈ సమయంలో నిజాయితీపరులు మంచివారు అదేవిధంగా స్వార్థం లేకుండా ప్రజల సేవలో నిమగ్నం అయ్యే నాయకులను మనం ఎన్నుకుందామని అందుకు నా పూర్తి సహకారం మా కార్యవర్గం సహకారం ఉంటుందని పేర్కొనడం జరిగింది. మేధావులారా నిజాయితీపరుల్లారా సేవాపరులారా నిస్వార్థంగా సేవ చేసే నాయకుల్లారా కార్యకర్తలారా ముందుకు రండి వార్డ్ మెంబర్ నుండి హైదరాబాద్ పట్టణం మేయరు వరకు మీరు పోటీ చేసి గెలిచి నిలిచి ప్రజాసేవ చేయండి మీ వెంట మేమున్నాం . మా కార్యవర్గం నేను మీ పిలుపు మేరకు స్పందించి స్థానిక ఎన్నికల్లో పాల్గొని నిజాయితీపరులను ముందుకు తీసుకొచ్చే కార్యక్రమంలో మీతో పాల్గొంటామని ప్రజలందరూ సహకరించాలని ఘంటాపథంగా తెలియజేసుకుంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ స్థానిక ఎన్నికల్లో వార్డ్ మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి మండల అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ కార్పొరేషన్ మేయర్ల ఎన్నికల్లో మనం పాల్గొందాం నిజాయితీపరులను ఎన్నుకుందామని మంచి వారు ఉంటే విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం మరియు అన్నింట మనకు న్యాయం జరుగుతుందని తన సందేశంలో పేర్కొని ప్రజలు ఎన్నికల్లో సహకరించాలని పిలుపునిచ్చారు. అనేకమంది నాయకులు తమ సందేశాలో ప్రజలకు పిలుపునిస్తూ పరిపాలన విధానాన్ని మార్చుకుందాం నిజాయితీపరుల నే ఎన్నుకుందాం అని పేర్కొనడం జరిగింది. వందన సమర్పణతో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతంగా ముగిసింది. రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీనివాస్ యాదవ్ తో పాటు బేరి రామచంద్ర యాదవ్, బి జి ఆర్ నారగోని గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్య నారాయణ, బొట్టు ప్రభాకర్, చీమల జగదీష్ యాదవ్, అరుణ్ కుమార్, వెంకట్ ఇంద్ర పాళీ, పోగాల ప్రతాప్ కుమార్, బి సంపత్ కుమార్, బిఎస్ఎన్ఎల్ శ్రీనివాస్ యాదవ్, కొత్త హరి ప్రసాద్, హైటెక్ సిటీ శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, తెలంగాణ పొలిటిషన్ జేఏసీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ జెఎసి సభ్యులు పెద్దలు కార్యకర్తలు నాయకులు తమ సందేశాన్ని వినిపించారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

- **డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి**
- **బాధితులకు అండగా నిలబడాలి**
- **నెలవారీ నేర సమీక్షా సమావేశంలో**
- **జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్15( సమయం న్యూస్).:** ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు .ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు .మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు .అనంతరం వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజే శారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గజ్వేల్ లో జిల్లాస్థాయి కబడ్డీ బాల బాలికల జట్ల ఎంపిక




**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 15 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఐఓసి వెనుక ఉన్న మైదానంలో జిల్లా బాలబాలికల జిల్లా స్థాయి కబడ్డీ జట్టు ఎంపికకు సుమారుగా 200 మంది రావడం జరిగింది అని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, ఎన్ సీ సంతోష్ ,ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ తెలిపారు. ఇందులో భాగంగా వచ్చిన జట్లలో పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది,బాలుర విభాగంలో మోదటి బహుమతి ఏకలవ్య కబడ్డీ క్లబ్, ద్వితీయ బహుమతి సాయి జీ.డీ.ఆర్ స్కూల్ గెలుపొందారు, సిద్దిపేట జిల్లా కబడ్డీ జట్టు కోసం క్యాంప్ కు 24మంది చొప్పున బాలుర, బాలికల విభాగంలో ఎంపిక చేసారు. ఈనెల 25 నుండి 28 సెప్టెంబర్ వరకు నిజాంబాద్ జిల్లాలోని 35వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో పాల్గొనేందుకు వారం రోజులపాటు శిక్షణ శిబిరం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల రమేష్, సంపంగి రాజు కోశాధికారి కుంట సత్యం, సంయుక్త కార్యదర్శిలు మహేష్ , నరేంద్రబాబు మరియు శ్రీకాంత్ ఈసీ మెంబర్లు సంపత్ చందు మరియు పిటిలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు

# యాత్ర దానంలో భాగస్వాములు కావాలి

- కార్పొరేట్ సంస్థలు సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తులకు విజ్ఞప్తి
- పటాన్ చెరులో యాత్రదానం పోస్టర్ ఆవిష్కరణ
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు , సెప్టెంబర్ 15(సమయం న్యూస్) :** సమాజం లో ఉన్న దాతలు, కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చి ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఆధ్వర్యంలో ప్రారంభించిన "యాత్రదానం" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లే ఆర్థిక స్తోమతలేని అనాధలు, నిరాశ్ర యులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థుల కోసం ఆర్టీసీ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీ యమన్నారు. తాను కూడా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, నిరాశ్రయు లను వివిధ పుణ్యక్షేత్రాలకు పంపించేందుకు స్వంత నిధులు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు ప్రకటిస్తారని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుభవాలు కలిగించేందుకు "యాత్రదానం" వంటి కార్యక్రమాలు పెద్ద సహకారం అందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఇఎల్ డిపో మేనేజర్ సుధా, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థుల మెడికల్ అడ్మిషన్లపై కేటీఆర్ స్పందన

- విద్యార్థుల ఆవేదనపై ప్రభుత్వానికి విజ్ఞప్తి
- విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమస్యలను సవివరంగా విన్న కేటీఆర్, వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడారు
- మానవీయ కోణంలో ఆలోచించాలని ప్రభుత్వానికి సూచన



**హైదరాబాద్ సెప్టెంబర్ 15( సమయం న్యూస్) :**మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలలో అర్హత సాధించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్థానికత జీవో కారణంగా ప్రవేశాలకు అనర్హులుగా మిగిలిపోతున్న తెలంగాణ విద్యార్థుల ఆవేదనపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకురావడానికి తెలంగాణ భవన్‌కు వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కేటీఆర్ సమావేశమయ్యారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానికతకు సంబంధించి ఒక ఇబ్బందికరమైన జీవోను తీసుకువచ్చిందని విద్యార్థులు కేటీఆర్‌కు తెలిపారు. గతంలో పదవ తరగతి వరకు 7 సంవత్సరాలు ఎక్కడ చదివితే అక్కడే స్థానికులుగా పరిగణించే నిబంధన ఉండేదని, అయితే ఇప్పుడు 9, 10, 11, 12 తరగతులు వరుసగా చదివిన వారికే స్థానికత వర్తిస్తుందని, వారికే మెడికల్ సీట్ల అడ్మిషన్లు దక్కుతాయని కొత్తగా ఇచ్చిన ఆదేశాల వల్ల వందల మంది విద్యార్థులు నష్టపోతున్నారని వారు వివరించారు. పదో తరగతి వరకు తెలంగాణలో చదివిన తర్వాత, అత్యుత్తమ శిక్షణ కోసం ఆంధ్రాతో పాటు అనేక నాన్-తెలుగు రాష్ట్రాలలో కోచింగ్‌లు తీసుకుని నీట్ పరీక్షలకు సన్నద్ధమయ్యారని, ఇప్పుడు ఆ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్హత సాధించినప్పటికీ, ప్రభుత్వం వారిని అనర్హులుగా ప్రకటించి ప్రవేశాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం మొండిగా సుప్రీంకోర్టు వరకు వెళ్ళిందని వారు తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమస్యలను సవివరంగా విన్న కేటీఆర్, వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించాలని ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రతినిధి బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలుస్తుందని తెలిపారు. కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పాలసీపరమైన మార్పులు లేదా స్థానికతకు సంబంధించిన అర్హతలను మార్చినప్పుడు, వాటిని గతానుగతంగా కాకుండా భవిష్యత్తు కోసం ఒక కటాఫ్ డేట్ పెట్టి, రెండు లేదా మూడు సంవత్సరాల సమయం ఇచ్చి అలాంటి నిబంధనలు తీసుకువస్తే బాగుంటుందని సూచించారు. కానీ, విద్యార్థులు అప్పటికే తమ ఇంటర్మీడియట్ కోసం ఇతర ప్రాంతాల్లో చదువుతూ, ప్రిపేర్ అవుతున్న వారిని పరిగణనలోకి తీసుకోకుండా ఇచ్చిన ఆదేశాల వల్లనే ఈ పరిస్థితి నెలకొందని కేటీఆర్ అన్నారు. ఈ అంశంలో మానవతా కోణంలో నిర్ణయం తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు ఉపశమనం కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి

- సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ (ఐ ) ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే

కొండాపూర్ లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏసిసిఈ(ఐ) సౌత్ వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ కాచర్ల, ప్రత్యేక ఆహ్వానితులుగా ఏసిసిఈ(ఐ)

జిసి మెంబర్ కాశీరామ్ ఆడెపు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ రంగంలో విశేష సేవలం దించిన ఇంజనీర్లను సన్మానించారు. కన్సల్టెంట్ రంగంలో సేవలందిస్తున్న ఇంజనీర్లు ఎస్ రాజగోపాల రెడ్డి, వి వి కృష్ణారెడ్డి, ఇండస్ట్రియల్ లో ఇంజనీర్ బి శీనయ్య, అకాడమియా విభాగం లో పి శ్రీనివాస రావు, ప్రొఫెసర్ నీలిమ సత్యం, విద్యార్థి డి చంద్రకాంత్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంటర్ చైర్మన్ ఎస్ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ భీమ్ రావ్ జలిగమ, సెక్రటరీ రమేశ్ చీకలపర్వి మరియు ట్రెసరర్ వి.సిహెచ్ నర్మద మరియు కో అప్షన్ మెంబర్ అక్కల సుధాకర్, పలువురు ఇంజనీర్లు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో సినిమాల తయారీ ఇక సులభతరం

**- ఎఫ్.డీ.సి చైర్మన్ దిల్ రాజు**





**హైదరాబాద్ సెప్టెంబర్ 15( సమయం న్యూస్) :** హైదరాబాద్, సెప్టెంబర్ 15 : తెలంగాణా రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణ, సినిమాల చిత్రీకరణలకు కావాల్సిన పలు అనుమతులు, సినిమా థియేటర్ ల నిర్వహణకు పొందాల్సిన అనుమతులు, సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులన్నీ ఒకే విండో ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ రూపొందిస్తోంది. ఈ సులభతర అనుమతులపై రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్ సైట్ 'ఫిలిమ్స్ ఇన్ తెలంగాణ" పై నేడు సంబంధిత శాఖలు, ఫిలిం ఇండస్ట్రీ ప్రతినిధులతో ప్రత్యేక వర్క్-షాప్ జరిగింది. బేగంపేట్ లోని టూరిజం ప్లాజా లో జరిగిన ఈ వర్క్ షాప్ కు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, తెలంగాణ ఎఫ్.డీ.సీ మేనేగింగ్ డైరెక్టర్ సి.హెచ్ ప్రియాంక, టూరిజం కార్పొరేషన్ ఎం.డీ వల్లూరు క్రాంతి లతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్బంగా ఎఫ్.డీ.సి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చేయూతనిస్తున్నారని, ఈ సదావకాశాన్ని సినీ పరిశ్రమ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సినీ నిర్మాతలు కేవలం స్క్రిప్ట్ తో వస్తే వారి సినిమా నిర్మాణానికి కావాల్సిన షూటింగ్ లొకేషన్లు, వారికి వివిధ శాఖలనుండి కావాల్సిన అనుమతులు, సినీ నిర్మాణానికి సంబందించించిన సాంకేతిక విభాగాలు, టెక్నీషియన్లు, హైదరాబాద్ తోపాటు రాష్ట్రంలోని వివిధ నగరాల్లో అందుబాటులో ఉన్న హోటళ్లతో పాటు సంపూర్ణ సమాచారంతో ఈ వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఒక విధంగా చెప్పాలంటే, ఈవిధమైన సౌలభ్యం మొట్టమొదటిసారిగా తెలంగాణా లో మాత్రమే రూపొందిస్తున్నామని దిల్రాజు అన్నారు. దీనితోపాటు, సినిమా థియేటర్ల నిర్వహణకు కావాల్సిన బీ-ఫామ్ జారీ విధానాన్ని కూడా ఆన్లైన్ ద్వారా పొందే సులభతరం విధానాన్ని ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. సినిమా థియేటర్ల నిర్వహణకు ఇప్పటివరకు నగరాల్లో అయితే సంబంధిత పోలీసు కమీషనర్లు, జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో అయితే ఆయా జిల్లాల అడిషనల్ కలెక్టర్లు జారీ చేసేవారని, ఇకనుండి ఈ అనుమతులన్నింటినీ ఆన్లైన్ విధానం ద్వారా జారీచేయడానికి రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ తో చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ వెబ్-సైట్ రూపకల్పన కు సంబంధించి తగు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా చిత్ర పరిశ్ర ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులను ఆయన కోరారు. ఈ వెబ్ సైట్ ను పూర్తి స్థాయిలో రూపొందించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి లతో ప్రారంభిస్తామని తెలియచేసారు.

# ఆశ వర్కర్లకు పెండింగ్ బకాయిలను చెలించాలి

**- మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్**







**హైదరాబాద్ సెప్టెంబర్ 15( సమయం న్యూస్).:** ఈ రోజు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ మల్కాజ్గిరి సర్కిల్ లోని ప్రజా వాని మరియు జి. హెచ్. ఎం. సి ప్రధాన కార్యాలయం లోని ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ముక్యంగా గత సంవత్సరం చెప్పట్టిన సమగ్ర సర్వే లో పాల్గొన్న ఆశ వర్కర్లకు ఇప్పటి వరకు 10,000/- డబ్బు చెల్లించకపోవడం పై తీవ్ర నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది. వెంటనే వారికీ బకాయిలు చెల్లించాలని డిప్యూటీ కమీషనర్ సుల్తానా గారిని మరియు ఎలక్షన్స్ సెల్ అడిషనల్ కమీషనర్ మగతయారు గారిని కోరగా, అందరి వివరాలు అధికారులు తీసుకోవడం జరిగింది. అదే విధంగా పలు ప్రదేశాలు పార్కుల క్రింద అభివృధి చెయ్యాలని కోరామని కానీ టౌన్ ప్లానింగ్ వారి సహకారం లేకపోవడం వల్ల అభివృధి పనులు ఆగిపోయాయని అన్నారు. వెంటనే సంబంధిత శాఖలకు కావాల్సిన అనుమతులు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ వారిని కోరారు. ఈ కార్యక్రమం లో సంజీవ్, సంతోష్, ఆశ వర్కర్లు హేమలత, వసంత, జయశ్రీ, సుల్తానా, లక్ష్మి మరియు పెద్ద ఎత్తున ప్రజలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.